SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ బుధవారం 17-5-1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 46 పేజీలు రూ. 16 పైసలు కిలోమీటరు 2 పైసలు మొత్తం 18 పైసలు

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

అందమైన వజ్రములు
స్వి గుతీకృతమైన
ఆనంద మిచ్చే దహమతి...
అది మంచిదై వుంటాని
ప్రైగా మీరే యివ్వబడింది
శ్రేష్ఠమైన వజ్రములకు
పేరు పొందిన
భా పాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రత్నపు బజారు, మద్రాస్-3.

పార్లమెంటుసభ్యునిపై ఢిల్లీఆస్పత్రిలో దౌర్జన్యం: లోక్‌సభలో ఆగ్రహావేశాలు

మేజస్ట్రేట్ దర్యాప్తును ప్రభుత్వం ఉత్తర్వు

నేరానికి బాధ్యులైనవారిని శిక్షించగలమని మంత్రి హామీ

న్యూఢిల్లీ, మే 16:

పార్లమెంటు సభ్యుడు శ్రీ చందర్‌పాల్ శాస్త్రిని ఢిల్లీలోని వెల్లింగ్టన్ ఆసుపత్రి సిబ్బంది నేటి ఉదయం తీవ్రంగా కొట్టారు. దీనిపై సభాకార్యక్రమాన్ని వాయిదా వేయాలని లోక్‌సభలోని అన్ని వర్గాల వారు కోరారు.

ఈ సంఘటన గూర్చి మేజిస్ట్రేట్ విచారణకు ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

ఈ సంఘటన గూర్చి విభిన్న కథనాలు వినవచ్చినందున వాస్తవాన్ని తెలుసుకునేందుకు విచారణ జరిపి, అక్రమ ప్రవర్తనకు బాధ్యులైనవారు ఎవరో ఖచ్చితంగా సూచిస్తూ నివేదిక సమర్పించవలసిందని ఢిల్లీ జిల్లా మేజిస్ట్రేట్‌ను ప్రభుత్వం ఆదేశించిందని ఆరోగ్యశాఖమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ఆగ్రహావేశ భరితులైన సభ్యులకు చెప్పారు.

దుర్వర్తనానికి గురియైన సభ్యుడు శ్రీ చంద్రపాల్ శాస్త్రిని (కాంగ్రెసు—యు.పి.) కథనాన్ని ఈ ఉదయం ఎన్న సభవారు తీవ్రాతిశయంతోగా మూడుసార్లు ఆగ్రహావేశాలు ప్రదర్శించారు.

మేజిస్ట్రేట్ విచారణకు ఉత్తర్వు చేసినట్లు శ్రీ దీక్షిత్ సాయంత్రం చేసిన ప్రకటన పలువురు సభ్యులకు సంతృప్తి కలిగించినట్లు కనబడలేదు.

విచారణకు ఉత్తర్వు జరిగినందున ఈ దశలో ఆ విషయాన్ని విడిచి పెట్టవలసిందని సభాపతి పదేపదే సభ్యులకు సర్ది చెప్పడానికి ప్రయత్నించారు.

మధ్యాహ్నం భోజనాల విరామం అనంతరం సభవారు తిరిగి సమావేశమైనప్పుడు, సభా కార్యక్రమం జరగకుండా నిలిపి వేయడానికి సభ్యుల ప్రయత్నించారు. ఉదయం జరిగిన సంఘటనపై ప్రాథమిక దర్యాప్తు జరిపి, సభకు నివేదించటం ప్రభుత్వం ఆలస్యం చేస్తున్నదని విమర్శించారు.

ఛరు కాంగ్రెస్ సభ్యులు శ్రీ నరసింగ్ నారాయణ్‌పాండే, శ్రీ భగవత్ ఝా ఆజాద్ వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి సభాపతిని అనుమతి కోరుతూ, ఈ ఉదయం సభాపతి ఉత్తర్వు చేసినప్పటికీ, ప్రభుత్వం నుంచి ఇంతవరకు ప్రకటన వెలువడలేదన్నారు.

ఆరోగ్య శాఖా మంత్రిగాని, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగాని సభలో లేరు.

పార్లమెంటరీ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ కె. ఎల్. సింగ్ మాట్లాడబోగా, అవిశ్వాసతీర్మానం ఆయనను మాట్లాడనీయలేదు.

సభలో ఉద్రేకాలు పెరుగుతున్న సమయంలో ఆరోగ్య, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రులు సభలోనికి వచ్చారు. శ్రీ ఆజాద్ ప్రతిపాదించదలచిన తీర్మానంపై అభిప్రాయాన్ని, తెలియ జేయవలసినదిగా పార్లమెంటరీ వ్యవహారాలమంత్రిని ఉపసభాపతి కోరారు.

ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ మాట్లాడుతూ, ఈ సంఘటనపై సభ్యుల ఆగ్రహావేశాలలో తాను కూడా పాలు పంచుకుంటున్నామన్నారు. అయితే సంఘటన జరిగిన ప్రదేశంలో దర్యాప్తు జరుపుతున్న ఆరోగ్యశాఖ సహాయ మంత్రి వచ్చి, సభలో ప్రకటన చేసే వరకు సమావేశం కొనసాగాలని వాదించారు. సభ్యులు ఆందోళన చెందినట్లే తాము కూడా ఆందోళన చెందుతున్నామంటూ, సభవారు ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాము బద్ధులమై ఉండగలమన్నారు.

ఆరోగ్యశాఖ సహాయమంత్రి ప్రకటనచేసిన తర్వాత, పూర్తి విచారణకు తాము ఆదేశం ఇవ్వగలమనీ, ఇండియాకు బాధ్యతను నిర్ణయించి, వారిపై చర్య తీసికోగలమనీ ఆయన సభవారికి హామీ ఇచ్చారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజ బహదూర్ మాట్లాడుతూ, ఆరోగ్య మంత్రి హామీ దృష్ట్యా శ్రీ ఆజాద్ ప్రతిపాదనకు అనుమతి అవ్వనవసరం లేదన్నారు.

దీనిపై ప్రతిపక్ష సభ్యులు నిరసన తెలిపారు. శ్రీ ఆజాద్ ప్రతిపాదనపై సభవారి అభిప్రాయాన్ని పరిగణనలోనికి తీసుకోవాలని ఉపసభాపతిని కొందరు సభ్యులు కోరారు.

ప్రభుత్వ హామీలదృష్ట్యా తమ తీర్మానానికి అనుమతిని గురించి తాము పట్టుపట్టడంలేదని ఆ తర్వాత శ్రీ ఆజాద్ చెప్పడంతో, ఉపసభాపతి సభాకార్యక్రమాన్ని కొనసాగించారు.

సభాపతి శ్రీ ఢిల్లాన్ ఈ సంఘటన భయాన్ని, ఆగ్రహాన్ని కలిగిస్తోందంటూ, దీనిపై పూర్తి విచారణ జరిపి సభకు తెలియజేయవలసినదిగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజ బహదూర్‌ను ఆదేశించారు.

నేటి ఉదయం లోక్‌సభ సమావేశం ప్రారంభం గాగానే, సభ్యుడు లేచి నిలబడి, అనుమతి డాక్టర్ నడతను వివరించి, ఆ డాక్టరు చెప్పడంపై తమను అనుమతి సిబ్బంది ఒక గదిలో నిర్బంధించిందని తెలిపారు.

సభ్యుని ఫిర్యాదుతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ఏకీభవించారు. సభ్యునికి రక్షణ ఇవ్వడానికి అనుమతికి వెళ్లిన పోలీసులనుంచి తాము తెలిసికొన్న సమాచారాన్ని సభాపతి వివరిస్తూ, పోలీసుల జోక్యం లేకపోతే, ఆ గుంపు పార్లమెంటు సభ్యుని చంపివేసి ఉండేదన్నారు. సభ్యునిపట్ల సభవారంతా సానుభూతితో ఉన్నారని చెప్పారు.

శ్రీ శాస్త్రిని తమ చిరిగిపోయిన చొక్కాను,

(పేజీ 2 పేజీలో)



కాంగ్రెస్ ముఖ్యమంత్రుల, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో ఒక దృశ్యం. ప్రధానమంత్రి ప్రభృతులు వున్నారు.

నిక్సన్ పర్యటన సందర్భంగా మాస్కోలో రక్షణ ఏర్పాట్లు

మాస్కో, మే 16: ఎరికోవ్ విమానాశ్రయం నుంచి మాస్కో వరకు గల 29 కిలోమీటర్ల పొడవునా, నిన్న ఎన్నడూ లేనంతగా గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు. వందలాది ఈ ఏర్పాట్లలో నిమగ్నులైనారు. ఈ ఏర్పాట్లన్నీ మే 22న అమెరికా అధ్యక్షుని రాక సందర్భంగానేనని, నిన్న జరిగినవి రిహార్సల్స్‌వంటివని తెలిసింది.

1966 జూన్‌కో అప్పటి ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డిగాల్ మాస్కో యాత్ర తర్వాత ఇంతటి బందోబస్తు ఏర్పాట్లు తాము ఎన్నడూ చూడలేదని విదేశీ విలేఖరు లన్నారు.

ఈ రోడ్డు వెంట ప్రయాణం చేసిన ఒక విలేఖరి పాకిస్థాన్‌తో సంధానాలతో వందలాది పోలీసులు కనిపించారనీ, కొందరు పాదచారులు మాటున నక్కి ఉన్నారనీ, ప్రధాన రోడ్డు కూడలుల వద్ద పోలీసు కార్లు నిలబడి వున్నాయని తెలియ జేశారు.

హైదరాబాద్, మే 16: ప్రభుత్వ రంగం సంస్థలకు సంబంధించిన సంఘం సమావేశం జూన్ రెండవ తేదీ సాయంత్రం మూడు గంటలకు జూన్ మూడవ తేదీన తిరుమలలోని దేవస్థానం అతిథి గృహంలో జరుగుతుంది.

ప్రభుత్వంచే త్వరగా గుత్త సంస్థల స్వాధీనం

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ విజ్ఞప్తి: విదేశీ పెట్టుబడుల ప్రభావంపై ఎం.పి.ల హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 16: దేశ ఆర్థిక, రాజకీయ జీవితంలో గుత్త సంస్థల పలుకుబడిని అంతమొందించడానికి, ఆర్థిక వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడానికి ఈ గుత్త సంస్థలను త్వరగా స్వాధీన పర్చుకోవాలని, నేడిక్కడ జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శుల సర్వ సమావేశంలో సభ్యులు గట్టిగా కోరారు.

ప్రభుత్వరంగం పరిశ్రమల నిర్వహణను మెరుగు పర్చాలని, అధికారులు అన్ని పనులకు బాగా పనికి వస్తారని భావించరాదని ఆర్థిక వ్యవస్థ పునర్వ్యవస్థీకరణపై జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు చెప్పారు.

బ్రిటిష్‌వారినుంచి వారసత్వంగా వచ్చిన వ్యవస్థ వ్యర్థమైనదని పెంపునకు హ్రాత్రపే తోడ్పడిందని పార్టీ కార్యదర్శి శ్రీ కృష్ణకాంత్ చర్చను ప్రారంభిస్తూ పేర్కొన్నారు. నెంపీ ఆర్థిక, రాజకీయ జీవితంపై ఘోరమైన పరిణామాలు తొలగిపోయాయని, రాబోయే రోజుల్లో యిప్పుడు గుత్త సంస్థలవారు వచ్చారని ఆయన అన్నారు.

గుత్త సంస్థలను రద్దు చేయడమో, పాటి పలుకుబడిని తీవ్రంగా అణచి వేయాలని ఆయన చెప్పారు. ఇది జరగకపోతే ఆర్థిక వ్యవస్థపై సమాజం అదుపు సాధ్యంకాదని ఆయన అన్నారు.

వస్త్రాలపై కొనసాగింపు ప్రభుత్వ పెట్టుబడిదారీతనానికి దారితీయవచ్చునని ఆయన అన్నారు. విదేశీ పెట్టుబడులు భారతీయ పెట్టుబడిదారీ వ్యవస్థను పెంచుతున్నదని, అంటి ప్రమాదసూచన అని ఆయన పేర్కొన్నారు.

శ్రీ జతిసేన్ పూర్ ప్రసంగిస్తూ, గుత్త సంస్థల స్వాధీనానికి ఉత్పత్తి పెరిగే రాగా ఆగాలన్న వాదంతో ఏకీభవించారు. అలా చేస్తే పెట్టుబడిదారీ వ్యవస్థ, కొన్ని పారిశ్రామిక సంస్థలు బలపడడం మాత్రమే జరుగుతుందని ఆయన అన్నారు.

పారిశ్రామిక సంస్థలకిచ్చిన సంకేతాలను వాటాలుగా మార్చాలని, ప్రభుత్వ రంగం సంస్థల నిర్వహణకు తగిన వర్గానికి పార్టీ శిక్షణ నివ్వాలని ఆయన చెప్పారు.

పార్టీ కార్యదర్శి శ్రీ ఆర్. కె. నిహ్వా ప్రసంగిస్తూ, వెనుకబడిన వర్గాలు, ప్రాంతాలు ఉన్నంత వరకు సాంఘిక న్యాయం సాధన సాధ్యమని తాము భావించడం లేదన్నారు. ప్రభుత్వం యిచ్చే గ్రాంటులు ఈ ప్రాంతాలకు అందడం లేదన్నారు.

జార్జి వాలెస్‌పై హత్యా ప్రయత్నం: నిక్సన్ నిరసన

వాషింగ్టన్, మే 16: అలబామా గవర్నర్ వాలెస్‌పై కాల్పులు జరుపడం బుద్ధిహీనమైన చర్య అనీ, ఈ సంఘటన విషాదకరమైనదని అధ్యక్షుడు నిక్సన్ పేర్కొన్నారు. ఆయన, ఆయనతోపాటు గాయపడిన యితరులు సురక్షితంగా వుండాలని, పూర్తిగా కోలుకోవాలని తమతోపాటు అమెరికన్‌లందరు ప్రార్థించాలని నిక్సన్ విజ్ఞప్తి చేశారు.

రాజకీయ కార్యక్రమాలలోకి హింస చొచ్చుకు రావడాన్ని నిరసిస్తూ, విషపూరితమైన ఈ ప్రమాదాన్ని ప్రజా జీవితం నుంచి తొలగించడానికి అమెరికన్లందరూ కలసికట్టుగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అలబామా గవర్నర్ వాలెస్‌పై హత్యా యత్నం

అమెరికా అధ్యక్ష పదవికి డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థిత్వానికి ప్రచార సందర్భంగా సంఘటన

లారెల్, మేరీలాండ్, మే 16

అమెరికా అధ్యక్షపదవికి డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థిత్వంకోసం—లారెల్‌లో నిన్న ప్రచారం చేసుకుంటున్న సమయంలో అలబామా రాష్ట్ర గవర్నర్ శ్రీ జార్జి వాలెస్ తీవ్రమైన తుపాకి కాల్పులకు గురియినారు. ఆయనకు యిప్పుడు అత్యవసర శస్త్రచికిత్స జరుగుతున్నది. ఆయన పరిస్థితి 'విషమంగానే వున్నప్పటికీ నిలకడగానే వున్నట్టు' తెలియవచ్చింది.

శ్రీ వాలెస్ తుపాకి బుల్లెట్‌దెబ్బ తగలని రీతిగా అమర్చిన వేదిక నుంచి తమ ప్రచార ప్రసంగంచేసి, అనంతరం ప్రజా సమూహంతో కరచాలనం చేయడానికి యివతలకు రాగానే మూడు సార్లు ఆయనకు తుపాకి తూటాలు తగిలాయి. ఆయనను వెంటనే హెలికాప్టర్‌లో సిల్వర్‌స్ప్రింగ్‌లోని పోలీక్లాస్ ఆసుపత్రికి తీసుకు వెళ్ళారు.



జార్జి వాలెస్

ఆయన వెంటనే చనిపోగల ప్రమాదం లేదు గాని ఒక తుపాకీ తూటా చెన్నుపాము సమీపాన దిగబడడంవల్ల ఆందోళన కలిగిస్తున్నది.

శ్రీ వాలెస్‌కు పక్షవాతం సోకిన సూచన కొంత కాన మన్నదని పోలీక్లాస్ ఆసుపత్రి ప్రతినిధి తెలిపారు. ఆయన వివరాలు చెప్పలేదు.

శ్రీ వాలెస్‌ను హత్య చేయడానికి ప్రయత్నించినట్లు ఆరోపించబడిన వ్యక్తి—శ్వేత జాతీయుని—పేరు ఆర్థర్ బ్రేమర్ అతని వయస్సు 21 సంవత్సరాలు. పలుమార్లు కాల్పులు జరిగిన తర్వాత పోలీసులు అతని మీదికి దుమికి పట్టుకున్నారు.

అతను పిస్తోలును శ్రీ వాలెస్ పొట్టలోకి గుచ్చి కాల్పులు జరిపాడని ప్రత్యక్ష సాక్షి ఒకరు చెప్పారు.

కాల్పులకు మరో ముగ్గురు వ్యక్తులు కూడా గురి అయినారు. అందులో ఒకరు శ్రీ వాలెస్ స్వంత అంగరక్షకులలో ఒకరు మరొకరు గూడవారి సంస్థకు సంబంధించిన వ్యక్తి. అంగరక్షకుని ఛాతీకిందభాగంలో గాయమైంది. రెండవ వ్యక్తి చీలుకు బుల్లెట్ తగిలింది. అయితే ఉభయుల పరిస్థితి బాగున్నదని ఆసుపత్రి ప్రతినిధి తెలిపారు.

శ్రీ వాలెస్ తరఫున ప్రచారోద్యమంలో పాల్గొంటున్న శ్రీమతి సోనాథాంథెసన్ కూడా గాయ పడింది. ఆమె పరిస్థితి అంత చెడ్డగా లేదని చెప్పబడింది.

ఈ హత్యా ప్రయత్నంలో జోక్యం వున్న సంగతి స్పష్టత కోసం పోలీసులు గాలిస్తున్నారు

మేరీలాండ్, మిచిగాన్‌లలో పార్టీ అభ్యర్థిత్వంకై శ్రీ వాలెస్ ప్రాథమిక ప్రచారంచేసుకుంటుండగా ఈ కాల్పుల సంఘటన జరిగింది.

శ్రీ వాలెస్‌కు శస్త్రచికిత్స చేస్తున్న వైద్యులు ఆయన ఛాతీనుంచి ఒక బుల్లెట్‌ను వెలికి తీశారు. అయితే ఆయన చెన్నుపాము సమీపాన దిగబడిన బుల్లెట్‌ను వెలికి తీయడానికి కొద్ది రోజులు ఆగాలని వారు నిర్ణయించు కున్నారు.

రెండు లక్షల డాలర్లు జామీను యివ్వే పరకు బ్రెమర్‌ను నిర్బంధంలో వుంచవలసిందని బాల్టిమోర్‌లో న్యాయమూర్తి తీర్పు యిచ్చారు.

అమెరికా సాంకేతిక సహాయం

న్యూఢిల్లీ, మే 16: అమెరికా సహాయం కింద సాంకేతిక సహాయం నిలుపుదల జరగలేదని లోక్‌సభలో వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే లిఖిత పూర్వక ప్రశ్న సమాధానంలో చెప్పారు.

దేశంలో గుప్తధనం సమస్య పరిష్కారానికి దీర్ఘకాలిక చర్యలు

రాజ్యసభలో చవాన్ వివరణ: నోట్ల చెలామణి రద్దు యోచనలేదని సహాయమంత్రి గనేష్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 16: దేశంలోని గుప్తధనాన్ని వెలికి తీయడానికి నోట్ల చెలామణిని రద్దుచేయాలని ప్రభుత్వం అనుకోవడంలేదని, రెవిన్యూ, ఖర్చు శాఖామంత్రి శ్రీ కె. ఆర్. గనేష్ నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల కాలంలో శ్రీ ఎ. జి. కులకర్ణి ప్రశ్నకు జవాబుగా తెలియజేశారు.

దేశంలో 7 వేల కోట్ల రూపాయల గుప్తధనం చలామణిలో వున్నదని వాంచూ సంఘం సభ్యులొకరు పేర్కొన్నారన్న శ్రీ కులకర్ణి వాదానికి సమాధానం చెబుతూ, ఎంత డబ్బు చెలామణిలో వున్నదో చెప్పడం సాధ్యంకాదని సంఘం అభిప్రాయపడిందని శ్రీ గనేష్ చెప్పారు.

గుప్తధనంవల్ల ఆర్థిక వ్యవస్థకు ప్రమాదం వున్నదని అంగీకరిస్తూ, వాంచూ సంఘం చేసిన కొన్ని సిఫార్సులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వాటిలో కొన్నింటిని ఈపరికే 1971 పన్నుల చట్టాల (సవరణ) బిల్లులోను, 1972 ఫైనాన్స్ బిల్లులోను ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన వివరించారు.

బొంబాయిలో ఇటీవల జరిగిన దాడులలో అదాయపు పన్ను అధికారులు కొందరిలో లాలూచీ పడ్డారన్న శ్రీ కులకర్ణి ఆరోపణను శ్రీ గనేష్ తిరస్కరించారు. ఒక అధికారి లాలూచీపడినమాట సత్యమేనని, ఆయనను పట్టుకుని శిక్షించడం జరిగిందని మంత్రి చెప్పారు.

దాడులు సమర్థంగా, నిజాయితీతో నిర్వహించబడినవని ఆయన తెలిపారు. గుప్తధనాన్నే గాక, కుంభకోణాలకు ఆధారాలు చూపే వాణిజ్య పత్రాలను కూడా వెలికి తీయడానికి ఈ దాడులు దారితీశాయని, చాలా విలువైన పత్రాలు దొరికాయని ఆయన వివరించారు.

శ్రీ టి. వి. ఆనందన్ అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ సమాధానమిస్తూ, గుప్తధనం సమస్యను పరిష్కరించడానికి దీర్ఘకాలిక చర్యలు గైకొనబడిపున్నదని చెప్పారు. "దాన్ని చర్యలు గైకొన్నా"మని ఆయన తెలిపారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 16: విజయవాడలో అత్యధిక ఉష్ణోగ్రత 100.4 డిగ్రీలు.

5వ ప్రణాళిక చివరకు శ్రీశైలం నుంచి విద్యుత్తు

లోక్‌సభలో ఉపమంత్రి కురీల్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మే 16: శ్రీశైలం రిజర్వాయర్ జలాలను కర్నూలు, కడప జిల్లాలలో సాగుకు ఉపయోగించడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి కేంద్రానికి ఎలాంటి ప్రతిపాదన అందలేదని నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ ఉపమంత్రి శ్రీ బి.ఎన్. కురీల్ నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల కాలంలో చెప్పారు.

శ్రీ రాజేశ్వరరెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ నిధులకొరతవల్ల శ్రీశైలం ప్రాజెక్టు పని వేగం తగ్గించబడిందని ఆయన తెలిపారు. 1971—72 అంతకు పరకు ఈ ప్రాజెక్టుపై 33.9 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. యంత్రాలు మొదలైన నాటికి డబ్బు చెల్లించడానికి, సివిల్ పనులను త్వరితం చేయడానికి అదనంగా నిధులు కావాలని ప్రాజెక్టు అధికారులు అడిగారు. ఖర్చు ప్రస్తుతం నెలకు సాగితే 110 మెగావాట్ల మొదటి విద్యుదుత్పత్తి విభాగంను అయిదవ ప్రణాళిక ఆఖరుకు అమలులోకి తేవచ్చునని భావించబడుతున్నది.

నాగార్జునసాగర్‌లో పెద్ద ఎత్తున రిట్రెంచిమెంట్

శ్రీ పి. నరసింహారెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ, నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన పలువురు ఇంజనీర్లు, యితర సిబ్బందిని రిట్రెంచి చేసే ఆలోచన వున్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి తెలిపి ఆ సిబ్బందికి తిరిగి ఉద్యోగాలు చూపడానికి కొంత ప్రత్యేక సహాయం కోరిందని మంత్రి తెలిపారు. సాధ్యమైనంతవరకు ఉద్యోగాలు చూపడానికి గల అవకాశాలను గురించి కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించడం జరుగుతున్నదనిలా ఆయన అన్నారు.

భారత్ సేవక్ సమాజ్‌కు గ్రాంటుల నిలుపుదల

న్యూఢిల్లీ, మే 16: 1966 నుండి భారత సేవక్ సమాజుకు గ్రాంటులు బుణాలు మంజూరు చేయడం కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిందని లోక్‌సభలో నిన్న శ్రీ ప్రభుదాస్ ప్రశ్నకు లిఖిత పూర్వకమైన సమాధానంలో తెలియజేశారు.

గుత్త కంపెనీలను ఎల్. ఐ. సి. బుణాలు

రాజ్యసభలో చవాన్ వివరణ: సంస్థ పెట్టుబడులపై నిరంతర సమీక్ష జరుగుతున్నట్లు వివరణ

న్యూఢిల్లీ, మే 16: నిరంతరం సమీక్షించడం జరుగుతున్నదని ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల కాలంలో శ్రీ జి. ఎ. అహ్మద్ ప్రశ్నకు జవాబుగా తెలియజేశారు.

పెద్ద కంపెనీకన్నా చిన్న కంపెనీలకు జీవితభీమా సంస్థ బుణాలు తక్కువగా లభిస్తున్నాయని శ్రీ అహ్మద్ వాదానికి సమాధానమిస్తూ, ఈ విషయం పరిశీలించడానికి తాము సిద్ధంగా ఉన్నామని శ్రీ చవాన్ తెలిపారు.

సంస్థలలో ప్రాబల్యం సంపాదించడంతో ప్రైవేటు రంగంలో పెట్టుబడుల విషయంలో జీవితభీమా అనుసరించాల్సిన విధానం గురించి శ్రీ కృష్ణకాంత్ ప్రశ్నకు సమాధానంగా శ్రీ చవాన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఇండియన్ టోబాకో కంపెనీలో జీవితభీమా సంస్థ పెట్టుబడిని ఆయన ఉదహరించారు.

1970—71లో గుత్త కంపెనీలకు సుమారు నూరుసార్లు జీవితభీమా సంస్థ బుణాలు మంజూరుచేసి 97.79 శాతం అందజేసిందని శ్రీ చవాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్ ముఖ్యమంత్రుల, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో ఇంకొక దృశ్యం.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు, కేంద్ర మంత్రి డా. వై. ఎస్. రావు ప్రభృతులను చూడవచ్చు.

ఆంధ్రప్రదేశ్ పశుపోషణ ఇంటిగ్రేటెడ్ మిల్క్ పాలు మిల్కు సప్లయి స్కీము, రాజమండ్రి టెండరు నోటీసు

రాజమండ్రి పాల సరఫరా పథకము ఆఫీసరు—ఇన్—చార్జి వారిచే ప్రైవేటు లారీల కొరకు నీలుపేసిన టెండర్లు 22—5—72 మధ్యాహ్నము 3 గంటల వరకు స్వీకరింపబడును.

కాకినాడ పట్టణములో పాలు సరఫరా

కాకినాడ పట్టణములో పాలు పంపిణీ కొరకు ఒక లారీ కావలెను. లారీ కాకినాడ పట్టణములో కాకినాడ పాల కేంద్రము నుండి పాలుతోనున్న కేనులు, సీసాలు, క్రేటులు తీసుకొని కాకినాడ టవునులో పాల పంపిణీకరు కేంద్రములన్నిటికి పాలు పంపిణీ చేసి తిరిగి ఖాళీ కేనులు, ఖాళీ సీసాలు, క్రేటులు తీసుకొనిన పాల సీసాలతో పాల కేంద్రమునకు రాజమండ్రి ఇట్టి విధముగా రోజుకు రెండు పర్యాయములు లవగా ఉదయము, సాయంకాలము పై విధముగా పంపిణీ చేయు పంపకము.

రాజమండ్రి నుండి కాకినాడ పట్టణము వరకు పాలు రవాణా

రాజమండ్రి డైరీ ఫార్మ్ నుండి కాకినాడ పట్టణమునకు పాలు రవాణా చేయుటకు లారీ బుకింగ్ కావలయును. రోజుకు రెండు పర్యాయములు ఉదయము, సాయంత్రము సమయములో, సీసాలో పాలు రవాణా చేయుటకు తిరిగి ఖాళీకేనులు, ఖాళీ సీసాలు క్రేటులు తీసుకొనిన పాల సీసాలతో రాజమండ్రి డైరీ ఫార్మ్ నుండి నిర్ణీత కాలములో తిరిగిరావలయును.

టెండరులో రాకపోను కిలోమీటరు 1కి పైసలలో పేర్కొనవలయును. కాకినాడ పట్టణములో పాలు సరఫరా చేయుటకు రోజుకు కనీస కిరాయి తీసుకొనెడరో కూడా తెలుపవలయును. టెండరు డాక్యుమెంటు రేటు—(పిల్చు) — రు. 5—15 ధరావత్తు — రు. 1000—00 టెండర్ఫారమునకు—ఒక సంవత్సరం మాత్రమే టెండరు షెడ్యూలు కావలసిన వారు పై వివరములు తెల్పించి, ఆఫీసర్—ఇన్—చార్జి వారి ఆఫీసువద్ద నుండి ఆఫీసు సమయములలో 30—5—72 వరకు పొంద వలయును. వెల్తేరు టెండర్లు రూపు పేర్లు తెలియపరుస్తూ ఆఫీసరు—ఇన్—చార్జి ఇంటెన్సివ్ మిల్క్ సప్లయి స్కీము, రాజమండ్రి అను పేరునామాలు పంపవలయును. టెండర్లు అదే రోజున సాయంకాలము 4 గంటలకు టెండర్ల మక్కువమునగాని, వారిచే నియమించబడిన ప్రతినిధి సమక్షమునగాని తెరువబడును.

టెండర్లతోపాటు వెయ్యి రూపాయల ధరావత్తు రిసిప్టు డిపాజిట్టు పద్దుకు చలాన కట్టి పంపవలయును. మిగతా వివరములు కావలసిన వారు ఆఫీసు వేళలందు ఆఫీసరు ఇన్‌చార్జి ఆఫీసువద్దనుండి పొంద వచ్చును. ఏ కారణము తెలుపకయే టెండర్లు తిరస్కరించుటకు లేదా ఆమోదించుటకు ఆఫీసరు ఇన్‌చార్జికి హక్కుయున్నది.

ఎన్నో పరిస్థితులలోను టెండరు షెడ్యూలు స్వీకరణ తిరిగి యివ్వబడదు.

ఆఫీసరు—ఇన్—చార్జి.

అమ్మకము

సినిమాహాల్లు, పరిశ్రమలకు ఉపయోగపడు 25 కిలోవాట్స్ శక్తిగల కిర్లోస్కార్ జెనరేటర్ అమ్మకమునకు సిద్ధంగా ఉన్నది.
Ravi Industries, Industrial Estate, Vijayawada.7. Phone Nos. 86-355, 86-356

హోమియోపతి

హోమియోపతిక్ డాక్టరుగా రిజిస్ట్రేషన్ పొందుటకై ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి
Board of Homeopathic Practitioners, Punjab, Fazilka(Punjab)

జ్యోతిషము

మీ జన్మ నక్షత్ర తేదీగాని పుష్పం పేరుతో 1.50 ఎం.ఒ.చేస్తే జీవితభవిష్యత్ వ్రాసిపంపబడును. 3.50 ఎం.ఒ. చేస్తే వారి అభివృద్ధికి యంత్రం పంపబడును. లక్ష్మీ జ్యోతిష్యం, తూములతర్లపోస్ట్ via D.M.M(A.T.P.DT)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీ శాఖ - కర్నూలు - విజయ
టెండరు అమ్మకపు నోటీసు

కర్నూలు ఫారెస్టు డివిజను రుద్రవరము రేంజికి సంబంధించిన 1972—73వ సంవత్సరమునకు టెండరు కూపులు అమ్మకము 25—8—1972వ తేదీ శుక్రవారము ఉదయము 11 గంటలనుండి జిల్లా అటవీశాఖాధికారి ఆఫీసు బి/ఇ—9 బి క్యాంపు కర్నూలు(ఆం.ప్ర.)లో వేలము చేయబడును.

వేలములో పాల్గొనదలచువారు నిర్ణీత ఫారములోవున్న సొక్సీ సర్టిఫికేట్టుతో వచ్చి పాల్గొనవచ్చును. ఇతర వివరములు కావలసినవారు ఆఫీసువనివేయు వేళలలో జిల్లా అటవీశాఖాధికారిని సంప్రతించవచ్చును.

(సం) యస్. ఎ. రెడ్డి,
జిల్లా అటవీశాఖాధికారి, కర్నూలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అమ్మకపు నోటీసు

కర్నూలు ఫారెస్టు డివిజను (ఆం.ప్ర.) లో 72—73వ సంవత్సరమునకు యం. యస్. పి. (విల్లర ఆడవి ఫల సాయము) మరియు తంగేడు చెక్క 1972—75 సంవత్సరమునకు కూపు అమ్మకము 14—6—1972వ తేదీ బుధవారము ఉదయము 11 గంటల నుండి జిల్లా అటవీ శాఖాధికారి ఆఫీసు/బి/ఇ 9 బి. క్యాంపు కర్నూలు (ఆం.ప్ర.) లో వేలము చేయబడును. వేలములో పాల్గొన దలచువారు నిర్ణీత ఫారములో వున్న సొక్సీ సర్టిఫికేట్టుతో వచ్చి పాల్గొన వచ్చును. ఇతర వివరములు కావలసినవారు ఆఫీసువనివేయు వేళలలో జిల్లా అటవీశాఖాధికారిని సంప్రతించవచ్చును.

(సం) యస్. ఎ. రెడ్డి,
జిల్లా అటవీశాఖాధికారి, కర్నూలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజాపనులు (రహదార్లు మరియు భవనములు) శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము,
నెల్లూరు సర్కిల్, నెల్లూరు. టెలిఫోను నం. 1085

టెండరు నోటీసు నెం. 2/72-73 తేది 1.5.72

నీటిపారుదల శాఖలో టెండరు షెడ్యూలు కొరకు సూపరింటెండింగ్ ఇంజనీరు (రహదారులు మరియు భవనములు) సర్కిలు, నెల్లూరు వారికి 24—5—72 వ తేదీ సాయంత్రము 5 గంటల లోగా చేరునట్లు ధరఖాస్తులు పంపవలయును. ధరఖాస్తులతో టెండరు షెడ్యూలు ఖరీదు నొక్కవ కాలములో సూచించిన విధముగా ఆ పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు—భవనములు) డివిజను వారి ఖాతాకు "III లదర్ రెమిటెన్సెస్" పద్దు క్రింద ఏ గవర్నమెంటు ట్రెజరీలోనైనా జమచేసిన చలానా జతచేసి పంపవలయును. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులయందు వాపసు ఇవ్వబడదు.

టెండరు షెడ్యూలు తేది 30—5—72 నుండి 2—6—72 వరకు పనిదినాలలో ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయమునుండి ఆఫీసు పనివేళలలో కాపరిచితులతో పొందవలయును. పోస్టుద్వారా టెండరు షెడ్యూలు పంపబడదు. టెండరు షెడ్యూలు సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము వద్దకు వచ్చి స్వయముగా తీసుకొనవలయును.

పదరు సూపరింటెండింగ్ ఇంజనీరువారు ఏ టెండరునైనా లేదా మొత్తము టెండర్లనైనా ఏ కారణము తెలుపకయే తిరస్కరించు అధికారము కల్గియున్నారు.

సూపరింటెండింగ్ ఇంజనీరు
ప్రజాపనులు (రహదార్లు మరియు భవనములు) శాఖ,
నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజాపనులు (రహదార్లు మరియు భవనములు) శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము,
నెల్లూరు సర్కిల్, నెల్లూరు. టెలిఫోను నం. 1085

టెండరు నోటీసు నెం. 2/72-73 తేది 1.5.72

నీటిపారుదల శాఖలో టెండర్లు లమ్‌సమ్ కంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు రహదారులు మరియు భవనములుశాఖ నెల్లూరు సర్కిలు సూపరింటెండింగ్ ఇంజనీరువారిచే ఈ క్రింద ఉదహరించబడిన పనులకు ఎదురుగా సూచించిన ప్రకారము రిజిస్టరు అయిన కంట్రాక్టర్ల నుండి తేది 6—6—72 మధ్యాహ్నము 3—00 గంటల వరకు (ఐ.యస్.టి.) నెల్లూరులో వారి కార్యాలయమువద్ద తీసుకొనబడును. టెండర్లు అదే రోజున 3—30 గంటలకు మధ్యాహ్నము సూపరింటెండింగ్ ఇంజనీరువారుగాని, వారిద్వారా అధికారము పొందినవారిచేగాని తెరువబడును.

టెండరు షెడ్యూలు కోరువారు తాము సివిలు పనులకు పరియగు క్లాసులో కాంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజాపనుల శాఖలో రిజిస్టరు అయినట్లు రాబాలా చూపవలయును.

క్రమ సం	పనియొక్క పేరు	సవరించిన అంచనా ఇంజనీరు	టెండరు షెడ్యూలు ఖరీదు	బయానా డిపాజిట్టు	పనిని పూర్తి చేయు కాలము	టెండరు షెడ్యూలు అమ్మకపు తేదీలు
1.	ఒంగోలు — చినగంజాం రోడ్డు అభివృద్ధి పథకము క్రింద కిలో మీటరు 21.318నుండి25.742 పనుకు కంకరరోడ్డు వేయుట	రు. పై	రు.	12	1 సం తరువాత నుండి 3 నెలలు వరకు.	
		ఒంగోలు 72—10	0770			
2.	—డిటో— చినగంజాం ఉప్పుగుండూరు, నాగులుప్పపాడు, చదలవాడ మధ్దిరాంపాడు పూళ్ళ పరిధిలోరోడ్డు వెడల్పు చేయుట.			12		
		ఒంగోలు 72—10	4360		నెలలు	డిటో

టెండరు షెడ్యూలు కొరకు సూపరింటెండింగ్ ఇంజనీరు (రహదారులు—భవనములు) సర్కిలు, నెల్లూరు వారికి 24—5—72 వ తేదీ సాయంత్రము 5 గంటల లోగా చేరునట్లు ధరఖాస్తులు పంపవలయును. ధరఖాస్తులతో టెండరు షెడ్యూలు ఖరీదు నొక్కవ కాలములో సూచించిన విధముగా ఆ పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు—భవనములు) డివిజను వారి ఖాతాకు "III లదర్ రెమిటెన్సెస్" పద్దు క్రింద ఏ గవర్నమెంటు ట్రెజరీలోనైనా జమచేసిన చలానా జతచేసి పంపవలయును. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులయందు వాపసు ఇవ్వబడదు.

టెండరు షెడ్యూలు తేది 30—5—72 నుండి 2—6—72 వరకు పనిదినాలలో ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయమునుండి ఆఫీసు పనివేళలలో కాపరిచితులతో పొందవలయును. పోస్టుద్వారా టెండరు షెడ్యూలు పంపబడదు. టెండరు షెడ్యూలు సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము వద్దకు వచ్చి స్వయముగా తీసుకొనవలయును.

పదరు సూపరింటెండింగ్ ఇంజనీరువారు ఏ టెండరునైనా లేదా మొత్తము టెండర్లనైనా ఏ కారణము తెలుపకయే తిరస్కరించు అధికారము కల్గియున్నారు.

సూపరింటెండింగ్ ఇంజనీరు
ప్రజాపనులు (రహదార్లు మరియు భవనములు) శాఖ,
నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

కైకలూరు వద్ద ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్

చీఫ్ ఇంజనీరుచే ప్రారంభం

గుడివాడ, మే 16 : నిక్కడకు 20 మైళ్ల దూరంలో గల కైకలూరు వద్ద నూతనంగా నిర్మింపబడిన 33111 కె. వి. ఎలెక్ట్రికల్ సబ్ స్టేషనుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు చీఫ్ ఇంజనీరు శ్రీ ఎన్.నూర్‌సింగ్ ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు ఎలక్ట్రికల్ సూపరింటెండెంటు, శ్రీ కె. అనంతస్వామి రావు అధ్యక్షత వహించారు. గుడివాడ సబ్ డివిజను లసిస్టెంటు ఇంజనీరు శ్రీ యస్. విజయబాబు స్వాగతం చెప్పారు. డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు శ్రీ బి. వి. రెడ్డి మాట్లాడుతూ, 1969లో మచిలీపట్నం డివిజను ప్రారంభించి నప్పటినుండి జరిగిన కృషిని వివరించారు. కొల్లేరు ప్రాంతం అభివృద్ధికిగాను గుడివాడ నుండి 27.5 కిలో మీటర్ల 33 కె.వి. లైను రూ. 4,54,500లు ఖర్చుతో వేయబడినదని మరొక రూ 4,13,100 ఖర్చుతో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయబడినదని చెప్పారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు మాట్లాడుతూ, విద్యుచ్ఛక్తి సమస్యలు ద్వారా యీ ప్రాంతంలో పంటలు ఎక్కువగ పండించుటకు వీలగుతుందన్నారు.

చీఫ్ ఇంజనీరు శ్రీ నూర్‌సింగ్ మాట్లాడుతూ, కృష్ణా జిల్లాలో పామర్రులోను, మెట్ట ప్రాంతంలోను మరొక రెండు సబ్ స్టేషన్లు ప్రారంభింప బడగలవన్నారు. అందువల్ల ప్రజలకు విద్యుచ్ఛక్తి వ్యవసాయానికి, పరిశ్రమల పోర్టేబిల్ తోనన్నలు చేయుటకు వీలుగుతున్నారు.

మచిలీపట్నం కమర్షియల్ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ ఎన్. వి. నారాయణ మాట్లాడుతూ, కొల్లేరు ప్రాంత పరిస్థితులను వివరించారు.

అసిస్టెంటు ఇంజనీరు శ్రీ ఎస్. వినయ బాబు వందన సమర్పణ చేశారు. (స్వ.వి)

—:o:—

అమెరికా సమాచార కార్యాలయం వద్ద మహిళల ప్రదర్శన

న్యూఢిల్లీ, మే 16 : భారత జాతీయ మహిళా సమాఖ్యకు చెందిన 100 మంది మహిళలు, వియత్నాంలో అమెరికా యుద్ధ విస్తరణ చర్యలకు నిరసన తెలుపుతూ, నిన్న ఇక్కడ అమెరికా రాయబారకార్యాలయం వద్ద ప్రదర్శన చేశారు.

సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి అరుణా అసఫ్ అలీ, ఈ ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

వియత్నాం నుండి అమెరికా సేనలను ఉపసంహరించాలని కోరుతూ సమాచార కార్యాలయాధికారికి ఒక విజ్ఞాపన అందజేశారు.

ఢిల్లీ విశ్వ విద్యాలయంలో చదువుతున్న 50 మంది భారతీయ విద్యార్థులు, పాలస్తీనా విద్యార్థులు కూడా పాలస్తీనా విప్లవ ప్రజలపట్ల సంఘీభావాన్ని వ్యక్తం చేస్తూ ప్రదర్శన జరిపారు, ప్రోగ్రెసివ్ లాయర్ల అసోసియేషన్ ప్రతినిధులు, బంగ్లాదేశ్ పోరం ప్రతినిధులు, పాలస్తీనా విద్యార్థుల జనరల్ యూనియన్ ప్రతినిధులు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

భారత్ తులా పట్ల వైఖరి :

బ్రిటన్‌కు నిరాశ వల్ల ఫలితం: మిశ్రా ఆశాభావం

సమిష్టి విపణిలో బ్రిటన్ చేరికవల్ల భారత్‌కు నష్టంరాకుండాచర్యలు: లోక్‌సభలోమంత్రివివరణ

న్యూఢిల్లీ, మే 16:

కామన్వెల్త్‌లోని కరేబియన్, పసిఫిక్, ఫ్రికన్ దేశాలకు వాణిజ్యంలో రాయితీ కొనసాగిస్తూ, భారతదేశంపట్ల వివక్షతతో ఆ రాయితీలను రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ, బ్రిటన్‌కు భారత దేశం తెలియజేసిన నిరసనవల్ల ఫలితాలు రాగలవనే తాము భావిస్తున్నట్లు విదేశీ వాణిజ్య శాఖా మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు చెప్పారు.

వచ్చే జనవరిలో ఐరోపా సమిష్టి విపణిలో బ్రిటన్ చేరిన తర్వాత భారత వాణిజ్య ప్రయోజనాల పరిరక్షణ గురించి లోక్ సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ వాణిజ్య సంబంధమైన ప్రత్యేక హక్కులను రద్దుచేస్తే కామన్‌వెల్త్‌లో భారత్ కొనసాగడం పట్ల పార్లమెంట్‌లో వ్యక్తమైన తీవ్రమైన వ్యతిరేకతనుగూర్చి బ్రిటిష్ మంత్రులకు కూడా తెలియ జేయడం జరిగిందని శ్రీ మిశ్రా తెలిపారు.

శ్రీ ఎన్. ఎం. బెనర్జీ (సి. పి. ఐ) ప్రశ్నకు సమాధానమిస్తూ, కోటా పద్ధతిని రద్దుచేసి, ఈ ఏడాది భారతీయ దిగుమతులపై 15 శాతం సుంకం విధింపును బ్రిటన్ తొలుత ప్రతిపాదించిందని శ్రీ మిశ్రా చెప్పారు.

బ్రిటిష్ మంత్రులతో యిటీవల తాము జరిపిన చర్చల ఫలితంగా కోటా పద్ధతి కొనసాగింపునకు బ్రిటన్ అంగీకరించిందని ఆయన వెల్లడించారు. సుంకం తొలగించబడదని ఆయన అన్నారు.

గత ఫిబ్రవరిలో భారత్ పంపిన నివేదికకు బ్రిటన్ సమాధానమిచ్చిందని, బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరిస్తేనే ఈ జవాబును సభలో ప్రవేశపెట్టడానికి వీలవుతుందని ఆయన వివరించారు.

శ్రీ బెనర్జీ అడిగిన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ ఐరోపా సమిష్టి విపణిలో బ్రిటన్ చేరికవల్ల భారత్ వాణిజ్యం దెబ్బతినకుండా చూసేందుకు ప్రత్యామ్నాయ చర్యలు గైకొనబడుతున్నాయని మంత్రి చెప్పారు. పశ్చిమ ఐరోపాతో వాణిజ్యం పెరుగుతున్నదన్నారు.

శ్రీ ఎ. పి. శర్మ (కాం) ప్రశ్నకు సమాధానమిస్తూ, కామన్వెల్త్ సభ్యత్వంవల్ల లభించే ప్రత్యేక ప్రయోజనాలను రద్దు చేస్తే భారత్‌కు తీవ్రమైన యిబ్బంది కలగగలదన్నభారత్ అభిప్రాయాన్ని మంత్రి పునరుద్ఘాటించారు. కామన్వెల్త్ నుంచి భారత్ వైదొలగడంగురించి అప్పుడు శ్రీ రనేసింగ్ ప్రస్తావించగా, ఈ వరకే భారత్ తెలిపిన అభ్యంతరంవల్ల కొంత ఫలితం ఉండగలదన్న ఆశాభావాన్ని శ్రీ మిశ్రా వ్యక్తం చేశారు.

సమిష్టి విపణిలో బ్రిటన్ చేరికవల్ల కొన్ని వస్తువులకు సంబంధించి నిర్వహించగల సమస్యపై చర్చలకు కాంప్రణాళిక, ప్రాధాన్యక్రమాన్ని బ్రిటిష్ ప్రభుత్వం సూచించిందని ఈమధ్యనే పరిశీలించబడుతున్నదని శ్రీ మిశ్రా తెలిపారు.

శ్రీ దినేష్ భట్టాచార్య (మార్క్సిస్టు) ప్రశ్నకు సమాధానమిస్తూ, వర్తమాన సంవత్సరానికి చేసేత వస్త్రాలు ఎగుమతి కోటా పునరుద్ధరణ విషయంలో భారత్ విజయం సాధించ గలిగిందని, చేనేత వస్త్రాలంటే యిదివరలో ఉన్న నిర్వచనం పునరుద్ధరణ విషయంలో కూడా విజయం సాధించ గలిగిందని మంత్రి చెప్పారు.

—:o:—

శానిటరీ ఇన్‌స్పెక్టర్ పరీక్షలు

హైదరాబాదు, మే 16 : 1972 జులై మొదటి వారంలో జరుగవలసిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ల సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు 1972 ఆగస్టు ఆఖరు వారంకు వాయిదా పడినాయి. పరీక్ష ఫీజు చెల్లించడానికి నిర్ణయించిన తేదీలు ఈ దిగువ విధంగా ఉన్నాయి.

విలంబశుల్కంలేకుండా ఫీజు జూన్ 15వ తేదీ వరకు కట్టవచ్చు. తరువాత మొదటి పది రోజులకు రోజుకు రూపాయి విలంబశుల్కం చెల్లించాలి. తరువాత అయిదు రోజులకు రు. 20లు చెల్లించాలి.

బ్రిటన్‌లో ఆసియన్ల పట్ల జాతి విచక్షణ

డాక్టర్ ధనిపేమ్ నిరసన

లండన్, మే 16 : బ్రిటన్‌లో జాతి విచక్షణ విధానంవల్ల ప్రధానంగా బాధ పడుతున్న వారు ఉద్యోగాలు, ఆశ్రయం వెదకుకుంటూ వచ్చిన ఆసియా వాసులేనని ఆసియన్ సంస్థల స్థాయీ సమావేశం అధ్యక్షుడు డాక్టర్ ధనిపేమ్ నిన్నరాత్రి ఇక్కడ అన్నారు.

"ఆసియన్లు పట్ల రాను రాను కఠిన వైఖరి అనుసరిస్తున్నారు. ఉద్యోగాలు, ఇళ్లు ఇవ్వడంలో భాష తెలియదన్న నెపంతో వారి పట్ల విచక్షణ చూపుతున్నారు. అధర్మపరులైన రాజకీయవాదులు తమ పార్టీ రాజకీయాల ఆటలోఆసియన్లను పావులుగా వినియోగించుకుంటున్నారు. కొన్నిసమాచార సాధనాల వక్ర ప్రచారం ఇందుకు తోడ్పడుతున్నది" అని ఆయన ఒక విందు సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ తెల్పారు.

ఆసియన్ డాక్టర్లు లేకపోతే ఆరోగ్య శాఖ కార్యకలాపాలు తీవ్రంగా దెబ్బతినగలవని అంతా అంగీకరించినప్పటికీ, ఆ డాక్టర్లనే, వారితోటి డాక్టర్లు తీవ్రంగా వేధిస్తున్నారని కూడా డాక్టరు ధనిపేమ్ వివరించారు.

కన్సర్వేటివ్ పార్టీలో మితవాద వర్గానికి చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎనోక్ పావెల్‌ను నిశితంగా విమర్శిస్తూ డాక్టర్ ధనిపేమ్ ఇలా అన్నారు: ఆసియన్లు దండయాత్ర జరుపుతున్నారనీ, పదిహేను లేదా ఇరవై సంవత్సరాలలో వారు ఈ దేశాన్ని స్వాధీనం చేసుకుని ఆంగ్లదేశ్ రిపబ్లిక్ అని ప్రకటించుకుంటారని హెచ్చరించి వారి జాతీయ గీతం, హిందూస్థానీ వారి జాతీయ భాష అవుతాయనీ శ్రీ ఎనోక్ పావెల్ భావిస్తున్నారు."

బ్రిటన్‌లో చట్ట విరుద్ధంగా ప్రవేశించిన వారికి క్షమాభిక్ష పెట్టాలనీ, దేశీయాంగ శాఖతో సమిత్తం లేకుండా సమాజ సంబంధాలు అనే నూతన శాఖను విడిగా ఏర్పాటు చేయాలనీ, తూర్పు ఆఫ్రికా ఆసియన్లకు బ్రిటిష్ పౌరసత్వం పునరుద్ధరించాలనీ, సమాజ సంబంధాలను సమీక్షించాలనీ డాక్టరు ధనిపేమ్ విజ్ఞప్తి చేశారు.

రష్యా, చైనాలతో అమెరికా సంబంధాలకు దెబ్బ

వియత్నాంలో నిక్సన్ యుద్ధ విస్తరణ చర్యల ఫలితమని రాజకీయ పరిశీలకుల వెల్లడి

న్యూయార్క్, మే 16 : వియత్నాం యుద్ధాన్ని అమెరికా తీవ్రతరం చేసినందువల్ల రష్యా, చైనాలతో సంబంధాలు మరింత దెబ్బతినే సూచనలు కనిపిస్తున్నవి.

రష్యా, అమెరికాల మధ్య ఏ విషయంలో నైనా అంగీకారం కుదురుతుందని ప్రస్తుత పరిస్థితిని బట్టి చెప్పలేమని రాజకీయ పరిశీలకులు అన్నారు.

వియత్నాం పట్ల నిక్సన్ అనుసరిస్తున్న విధానం రష్యా, అమెరికాల మధ్య సంబంధాలు మరింత చెడిపోవడానికి దారి తీస్తున్నదని, ఇదిలా ఉండగా పరస్పరం శత్రుభావంతో ఉన్న రష్యా, చైనాలు వియత్నాం విషయంలో ఏకమై ఆయుధ సరఫరాను అధికం చేయడానికి సమస్త చర్యలు తీసుకుంటున్నవని పరిశీలకులు పేర్కొన్నారు.

రష్యా, చైనాలు తమ మధ్య సాగుతున్న సిద్ధాంత పోరాటానికి ప్రస్తుతం స్వస్తి చెప్పి అమెరికాను సమైక్యంగా ప్రతిఘటించగలవడంలో ఎలాంటి సందేహం లేదని వీరు అన్నారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా సైనిక చర్యలను ఉధృతం చేసినందున అమెరికా, చైనాల మధ్య ఇటీవల ఏర్పడిన ఆర్థిక సంబంధాలు దెబ్బతినగలవని దృష్ట్య పరిశీలకులు పేర్కొన్నారు.

ఉత్తర వియత్నాంపై బాంబింగ్ కొనసాగినంతవరకు ప్రస్తుతం అమెరికాతో తమకు గల వాణిజ్య స్థాయిని పెంచేది లేదని చైనా స్పష్టంగా ప్రకటించింది.

నిక్సన్ - సెనెటర్ కెనెడీ విమర్శ

ఉత్తర వియత్నాంను దిగ్బంధంచేసే విమాన దాడులను తీవ్రతరం చేయడం ద్వారా మరింత రక్తపాతం జరగడానికి నిక్సన్ కారకులయ్యారని సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడీ విమర్శించారు.

ఇంతవరకు వియత్నాంలో ఉన్న అమెరికా సైనికుల ప్రాణాంతోనే నిక్సన్ చెలగాటమాడుతున్నారని, ఇప్పుడు అమెరికా నగరాలను, 20 కోట్ల మంది ప్రజలను యుద్ధరంగానికి ఎర చేయడానికి ప్రయత్నిస్తున్నారని కెనెడీ ఖండించారు.

నిక్సన్ యుద్ధ విషయంలో అంధుడై వ్యవహరిస్తున్నందువల్ల వేలాది అమెరికా సైనికులు మరణిస్తున్నారని, మరి అనేకమంది యుద్ధ ఖయిదీలుగా పట్టుబడుతున్నారని, ఇకపై అమెరికా, రష్యాల మధ్య పావు రష్యానికి తావు లేదని కెనెడీ అన్నారు.

చదివి ఉండగా అమెరికా అంతటా వియత్నాం యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు జరుగుతున్నవి.

న్యూయార్క్‌లో అయిదు వేలమంది మినియాపాలిస్‌లో 10 వేల మంది, వాషింగ్టన్, చికాగో, శాన్‌ఫ్రాన్సిస్కో, డెన్వర్, లాస్ ఏంజెల్స్ తదితర నగరాలలోను పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిగాయి.

ఈ ప్రదర్శనలలో యువకులు, కాలేజి విద్యార్థులు ఎక్కువగా పాల్గొన్నారు.

ఉత్తర వియత్నాంలో రవాణా మార్గాలు

అమెరికా విమానాలు పెద్ద ఎత్తున దాడులు జరిపి బాంబులు వేస్తున్నప్పటికీ, ఉత్తర వియత్నాంలో రైలు, రోడ్డు, సముద్ర మార్గాలలో అన్ని రకాల వస్తువుల రవాణా సక్రమంగానే జరుగుతున్నదని హనోయ్ వార్తాసంస్థ ప్రకటించింది.

"బాంబింగు వల్ల దెబ్బతిన్న రవాణా మార్గాలను ఉత్తర వియత్నాం ప్రజలు వెంటనే బాగు చేస్తున్నందున రవాణాకు అంతరాయం కలుగడం లేదు. శత్రువుకు తెలియని అనేక రహస్య మార్గాల ద్వారా కూడా రవాణా జరుగుతున్నది.

పార్లమెంట్ సభ్యునిపై ఆస్పత్రిలో దౌర్జన్యం

(వి. జి. తరాం)

తగిలిన దెబ్బలను సభలోని సభ్యులకు చూపారు. ఆసుపత్రిలో జరిగిన సంఘటనను ఆయన వివరిస్తూ, ఎమర్జెన్సీ వార్డులో డాక్టరు తమను తిట్టాడనీ, బయటికి 7ంటి వెయ్యవలసినదిగా తన సిబ్బందిని ఆదేశించాడనీ అన్నారు. తర్వాత తమను ఒకగదిలో ఏడుగంటల పాటు బంధించి వేశారన్నారు. ఆరోగ్యశాఖా మంత్రికి, ప్రధాన మంత్రికి ఫిర్యాదు చేయగలనని బెదిరించగా, డాక్టరు, ఆయన ఎదుటి వచ్చి వారిని (ప్రధానిని, ఆరోగ్య మంత్రిని) కూడా ఎంతగానో తిట్టారన్నారు. ఈ సంఘటనకు తాము సాక్షులమని శ్రీ రాజ బహదూర్, మరో సభ్యుడు శ్రీ శశిభూషన్ లేచి నిలబడ్డారు.

ఇది చాలా తీవ్రమైన విషయమని డాక్టర్ కైలాస్ (కాంగ్రెసు) అన్నారు. పార్లమెంటు సభ్యుని పట్టనే ఈ విధంగా వ్యవహరిస్తే, మామూలు రోగుల పరిస్థితి ఎలా ఉంటుందో కదా అన్నారు.

డాక్టర్లు ఉన్నది మనుష్యులను బ్రతికించడానికే గాని, చంపడానికి కాదని సభాపతి అన్నారు.

శ్రీ రాజబహదూర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో చేరిన సర్దార్ దరా సింగ్‌ను చూడడానికి తాము ఆసుపత్రికి వెళ్ళామన్నారు. అప్పుడు తాము ఒక పెద్ద గుంపును, దీనావస్థలో ఉన్న సభ్యుని చూశామనీ, ఆయన మేనల్లునికి తగిలిన గాయాలుకూడా ప్రమాదకరమైనవేనని అన్నారు. శ్రీ శైలానీని కొట్టారని ఆయనకు రక్షణగా ఉన్న పోలీసులు తమకు చెప్పారనీ, అంత తాము చీఫ్ మెడికల్ ఆఫీసర్ వద్దకు వెళ్ళి, ఆ తర్వాత ఆరోగ్య శాఖ సహాయమంత్రి శ్రీ చటోపాధ్యాయకు పోన్ చేశామనీ అన్నారు.

ఈ సంఘటనను జరుగు కలిగించేదిగా సభాపతి శ్రీ ధిల్లాన్ అభివర్ణిస్తూ, శ్రీ శైలానీ సోదరుని నుంచి తమకు టెలిఫోన్ వచ్చిందనీ వెంటనే సభ్యునికి టెలిఫోన్ చేయడానికి తాము ప్రయత్నించామన్నారు శ్రీ శైలానీ ఇంకా ఆసుపత్రిలోనే ఉన్నట్లు తమకు సమాచారం తెలిసినప్పటికీ, తమ కార్యదర్శికి ఆయన పోన్‌లో దొరకలేదన్నారు. అంత వాచ్ అండ్ వార్డు ఆఫీసర్‌ను ఆసుపత్రికి పంపి మన్నారు. ఇంతలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి వచ్చి, ఈ సంఘటనను గురించి తమకు తెలిపారని చెప్పారు.

సభ సమావేశం కావడానికి రెండు నిముషాలముందు సభ్యుని కోసం టెలిఫోన్‌లో ప్రయత్నం చేశామనీ, అప్పుడాయన(శ్రీ లాల్ చీఫ్‌మెడికల్ ఆఫీసర్ గదిలో ఉన్నారని చెప్పారనీ ఇంతలో తాము సభలోనికి రాగా సభ్యుడు సభలోనే కనిపించాడనీ అన్నారు తమ జోక్యం లేక పోతే సభ్యుని మూక చంపివేసి వుండేవారని పోలీసులు చెప్పినట్లు మంత్రి తమకు చెప్పారన

భారత్‌లో తయారయిన తొలి యుద్ధ నౌక

జూన్ 3వ తేదీన 'నీలగిరిస్' నౌకాబలానికి

సమర్పణ : మంత్రి శ్రీ వి. సి. శుక్లా వివరణ

న్యూఢిల్లీ, మే 16 : భారతదేశంలో మొట్టమొదటగా నిర్మితమైన యుద్ధ నౌక 'నీలగిరిస్' జూన్ 3వ తేదీన భారత నౌకాదళంలో చేరేటట్లు చేయడం జరుగుతుందని రక్షణ ఉత్పత్తి వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ వి. సి. శుక్లా, బుధవారం రాజ్యసభలో చెప్పారు.

రక్షణశాఖ కార్యకలాపాలపై జరుగుతున్న చర్చలో శ్రీ వి. సి. శుక్లా మాట్లాడుతూ ఈ నౌకానిర్మాణం జరిగిందిలా అనుకున్న దానికంటే నిర్మాణం కొంచెం ఆలస్యమైనా నౌకా నిర్మాణ సంస్థ వారు తయారు చేసిన నౌకను నౌకా దళంలో నిర్మించి ఒప్పగించనున్నారని భావిస్తున్నారు.

ఆవిడే కిర్మాణం మీద కన్నుస్తున్నారని దాదాపు ఏడు కోట్ల రూపాయలు పెచ్చిస్తున్నారని ట్యూరులు ఉత్పత్తి పెంచుతలేయడానికి ఈ కార్యక్రమం జరుగుతున్నదని అన్నారు.

జలాంతర్గత సాయుధ నిర్మాణాన్ని కొనసాగిస్తూ ఆరుగురిని ప్రత్యేక ఫ్యాక్టరీవారు తయారు చేస్తున్నారని దాని ఎమ్మెల్యేను భారత ఇంజనీరులు, సాంకేతిక నిపుణులు పూర్తిగా రూపొందించారని అన్నారు.

ఎట్టి కాల హరణం లేకుండా భారత దేశం ఆత్మనిర్భరతను తయారు చేయాలని శ్రీఅద్వాని అన్నారు. నది సంవత్సరాలు అమూల్యమైన కాలాన్ని వ్యర్థ పరచాము. ఇంక ఎట్టి జాప్యము చేయరాదన్నారు

హిందూ మహాసముద్ర ప్రాంతంలో అమెరికావారి రిప్యా కూడా స్థావరాల నెలకొల్పుకొంటున్నదన్నారు. లభ్యమవుతున్న రిప్యా ఆయుధాల సమ్మిళిత దృష్ట్యా మనకు రక్షణ కలదన్న అంశంపై ఆయన హెచ్చరిక చేశారు. ఇది చాలా ప్రమాదకరమైన దోరణి అని, స్వయం అభివృద్ధి సాధన కృషివల్ల ప్రాంతీయిక పనికిరాదని అన్నారు.

ఇంత ఎరకు నౌకాబలంను విస్మరించడం జరిగిందని, నౌకాబలంపట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలని శ్రీ అద్వాని అన్నారు.

రక్షణలో పరిశోధనకు ఎక్కువ నిధులను కేటాయించాలన్నారు.

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకే వినియోగించాలని ప్రభుత్వానికి శ్రీ ఎం. ఎస్. అబ్దుల్‌ఖాదర్ (డి. ఎం. కె) విజ్ఞప్తి చేశారు. అణ్వస్త్రాలను తయారు చేసే ఆర్థిక స్తోమత మనకు లేదన్నారు. జవానుల, అధికారుల సర్వీసు పరిస్థితులు మెరుగు కావాలన్నారు.

పాకిస్తాన్, చైనాల నుండి దేశం నుష్ణత్మమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నందున రక్షణ కార్యకలాపాలకు ఎక్కువ నిధులను కేటాయించాలని శ్రీమతి లక్ష్మీ కుమారి చాందవత్ (కాం) కోరారు.

ఏ వైపు నుండయినా ఎలాంటి దెబ్బ ఎదురయినా ఎదుర్కొనడానికి రక్షణ విషయికంగా మనం మరింత తయారీలో ఉండాలన్నారు. రక్షణ విషయాలలో మనం యితర దేశాలపై ఎక్కువగా ఆధారపడరాదు. స్వయం సమృద్ధంగా వ్యక్తిపై నిలబడే విధంగా ఉండాలని ఆమె అన్నారు

గత రెండు వారాలలో పాకిస్తాన్ కైవశం చేసుకున్న గస్తీ కేంద్రాలను భారత్ తిరిగి స్వాధీనపరచుకోవాలని చర్యను ప్రారంభిస్తూ శ్రీ ఎల్ కె అద్వాని అన్నారు. డిసెంబరులో నిర్ణాలు చేసుకున్న కాల్పుల విరమణరేఖ వద్దకు పాకిస్తాన్ బలగాలు వెళ్లే విధంగా చూడాలని శ్రీ అద్వాని అన్నారు. కాశ్మీర్‌లో యిటీవల స్వాధీన పరచుకున్న గస్తీకేంద్రాల నుండి పాక్ సైన్యాలు ఖాళీ చేసే వరకు శ్రీ భుట్టోతో ఉభయ పక్ష చర్చలు జరుపడానికి భారత్ అంగీకరించరాదని ఆయన అన్నారు.

అన్నివర్గాల ఉమ్మడి వ్యవస్థగా ఫెడరేషన్

టీచర్ల మహాసభలో పేరు, పతాకం రంగులలో మార్పులు

విజయవాడ, మే 16 : అన్ని తరగతుల ఉపాధ్యాయులు పాల్గొని ఫెడరేషన్‌ను ఉమ్మడి వ్యవస్థగా వినియోగించుకుని ఉద్యమాన్ని పటిష్టం చేసేటందుకు వీలుగా నిన్న సాయంకాలం ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఉపాధ్యాయుల ఫెడరేషన్ పేరును "ప్రాథమిక" అన్నమాటను వదిలి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల ఫెడరేషన్‌గా మార్చుతూ ప్రతినిధి సభ తీర్మానించింది.

రజతోత్సవ సభ ప్రతినిధుల సమావేశానికి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ మార్పు బాలకృష్ణమ్మ అధ్యక్షత వహించారు. పశ్చిమ బెంగాల్ ప్రతినిధి వర్గ నాయకులు శ్రీ పందాసన ముందట్ ప్రారంభోపన్యాసం చేశారు.

వేరొక తీర్మానంలో మహిళావారు ఫెడరేషన్ పతాకం యొక్క రంగును నీలం నుంచి ఎరుపు రంగుకు మార్చాలని తీర్మానించారు

వేరొక తీర్మానంలో ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ఎన్నికను కొత్త పేరు రూపొందిన ఫెడరేషన్ శాఖలుగా పరిగణించాలని అని నిర్ణయించారు.

వాల్గవ తీర్మానంలో 1947 నుండి ఫెడరేషన్ ఎంటార్సు టీచర్‌లకు చేసిన సేవను మెచ్చుకుంటూ యిక ముందు కూడా మన సమాజ నిర్మాణానికి అవసరమైన దేశాభివృద్ధులకు అనుగుణ్యమైన విద్యావిధానాన్ని రూపొందించి కృషి చేయాలని అధ్యాపకులైన ప్రస్తుత విద్యా విధానాన్ని మార్పు చేయాలని ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యా విధానాలలో మార్పు చేయవలసిన నిరంతర కృషి చేయాలని ఫెడరేషన్ సభ్యులు ఉద్ఘాటించారు.

నిన్న సమావేశంలో నిబంధనావళి ముసాయిదాను ప్రవేశ పెట్టారు. కార్యదర్శి వివేదిక, విధాన ప్రకటన నేటి మధ్యాహ్నం చేస్తారు.

ఆంతకు పూర్వం నిన్న మధ్యాహ్నం మూంటి స్కూల్ భవనంలో ఏర్పాటైన చిత్రకళా ప్రదర్శనను శ్రీ ఎస్. పణిబేడ్ (అధ్యక్షులు, ఆంధ్రా అకాడమీ ఆఫ్ ఆర్ట్స్, తుమ్మపూడి) అధ్యక్షతన కృష్ణాజిల్లా విద్యాధికారి శ్రీ ఎస్. వెంకటస్వామి ప్రారంభోత్సవం చేశారు.

రాత్రి 8 గంటల నుంచి ప్రఖ్యాత నటులు శ్రీ సి. నాగభూషణం అధ్యక్షతన పాంస్కృతిక కార్యక్రమాలు, నాటక ప్రదర్శనలు జరిగాయి. శ్రీ నండూరి సుబ్బారావు వీటికి ప్రారంభోత్సవం చేశారు.

ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ రజతోత్సవ సభలో శాసనసభ్యులు అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి ప్రసంగిస్తున్నప్పటి చిత్రం

63 పురపాలక సంఘాలకు ఎన్నికలు సెప్టెంబర్ నెలాఖరుకు వాయిదా

మంత్రివర్గ నిర్ణయం : జూన్, జులైలలో ముగిసే కౌన్సిల్స్ పదవీకాలపరిమితి సెప్టెంబర్ చివరివరకు పొడిగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 16

రాష్ట్రంలోని 63 పురపాలకసంఘాలకు జూన్ నెలలో జరగవలసిన ఎన్నికలను మూడు నెలలపాటు వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిన్నరాత్రి నిర్ణయించింది.

ఆనందనిలయంలో దాదాపు 3 గంటలసేపు జరిగిన మంత్రివర్గ సమావేశం అనంతరం ఈ నిర్ణయాన్ని పురపాలక శాఖ మంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు పత్రికా ప్రతినిధులకు తెలియ జేశారు.

ఈ నిర్ణయానుసారం ఎన్నికలు, సెప్టెంబర్ ఆఖరు వారంలో జరుగుతాయని, అక్టోబరు 2వ తేదీనాటికి 63 పురపాలక సంఘాల్లో కొత్త పాలక వర్గాలు అధికారంలోకి వస్తాయని శ్రీ మాణిక్‌రావు చెప్పారు.

ఈ వాయిదాకు కారణాలను ఆయన వివరిస్తూ చాలా పురపాలక సంఘాలలో వార్డుల పునర్విభజన పూర్తి అయిందని అయితే ఇంకా కొన్నిరాజిలో పూర్తి కావలసి ఉన్నదని, అదిగాక పునర్విభజన అనంతరం ఈ అన్ని సంఘాలలోను కొత్త వోటర్ల జాబితాలు కూడా తయారు కావలసి ఉన్నదని, అందుకు వ్యవధి అవసరం కనుక ఎన్నికలను 3 నెలలు వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన చెప్పారు.

కొన్ని పురపాలక సంఘాల పదవీకాలం జూన్, జూలై మాసాలలో పూర్తి కావలసిన ఉన్నదనివాటి విషయంలో అవధివాలాన్ని సెప్టెంబర్ ఆఖర వరకు పొడిగించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

మిగిలిన 19 పురపాలక సంఘాల పదవీ కాలం వచ్చే ఏడాది మార్చి నెలలో పూర్తి కాగలదు కనుక వాటికి ఎన్నికలు అప్పుడే జరుగుతాయని ఆయన ప్రకటించారు.

ప్రదేశ్ ఎన్నికల సంఘం నిర్ణయం

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలసంఘంరాష్ట్రంలో 63 పురపాలక సంఘాలకు జూన్ నెలలో జరగవలసిన ఎన్నికలు సెప్టెంబర్ ఆఖరుకు వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

పాక్‌లోని బెంగాలీల తరలింపు

షేక్ ముజిబ్‌తో డి. పి. ధర్ చర్చలు

ఢాకా, మే 16: బంగ్లాప్రధాని ముజిబ్‌తో భారత విదేశాంగ విధాన నిర్ణయ సంఘం అధ్యక్షుడు ధర్ జరిపిన చర్చలలో పాకిస్తాన్‌లో చిక్కుకు పోయిన, బెంగాలీలను స్వదేశానికి తరలించటం గురించి ప్రధానంగా పరిశీలన జరిగింది. నిన్న యిచ్చటకు చేరిన శ్రీ ధర్ బంగ్లా ప్రధానిని కలుసుకుని చర్చలు జరిపారు.

రెండు దేశాలకు ఉమ్మడి ఆసక్తి గల అంశాలపై కూడా వీరు యిరువురు చర్చలు జరిపినట్లు బంగ్లా వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

భారత పాకిస్తాన్ దేశాల మధ్య దూతల స్థాయిలో జరిగిన చర్చల ఫలితం గురించి, తాను శ్రీ భుట్టోతో జరిపిన చర్చల గురించి శ్రీ ధర్ బంగ్లాప్రధాని షేక్‌ముజిబ్‌కు వివరించారు. శ్రీమతి గాంధి, శ్రీ భుట్టోల శిఖరాగ్ర సభ గురించి వీరు చర్చలు జరిపారట.

ఢాకా, మే 16 : భారత విదేశాంగ శాఖలో విధాన నిర్ణయ సంఘం అధ్యక్షుడు శ్రీ డి. పి. ధర్ నిన్న ఇచ్చటకు చేరిన వెంటనే బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి శ్రీ అబ్దుస్ సమద్ అజాద్‌తో చర్చలు జరిపారు.

ఆ తరువాత శ్రీ సమద్ విలేఖరులతో మాట్లాడుతూ, ఇటీవల దూతల స్థాయి సమావేశం సందర్భంలో శ్రీ భుట్టోతో జరిపిన సంభాషణల గురించి శ్రీ ధర్ బంగ్లాదేశ్ ప్రధానికి వివరించ గలరని తెలియ జేశారు.

అయితే నిన్న చర్చల గురించి శ్రీ ధర్ గాని, శ్రీ సమద్ గాని ఏమీ చెప్పలేదు.

ఒక ప్రశ్నకు శ్రీ సమద్ జవాబు చెబుతూ పాకిస్తాన్ బంగ్లాదేశ్‌ను గుర్తించిన తరువాతనే భారత్, పాక్, బంగ్లాదేశ్‌ల త్రైపాక్షిక చర్చలు జరుగుటానికి అవకాశం ఉన్నదని కూడా సూచించారు.

రామ్‌గఢ్ ఉపఎన్నిక

సి. పి. ఐ అభ్యర్థిని గెలుపు

పాట్నా, మే 16: రామ్‌గఢ్ నియోజక వర్గంలో జరిగిన ఉపఎన్నికలో సి. పి. ఐ. అభ్యర్థి శ్రీమతి మహిదుల్లాపై తన సమీప ప్రత్యర్థి అయిన జనసంఘం అభ్యర్థి శ్రీ రిజాచౌదురిపై 12 వేల వోట్ల మెజారిటీతో గెలుపొందినట్లు ఇక్కడకు తెలిసింది.

వియత్నాంకు మరో అమెరికన్ విమాన వాహక నౌక తరలింపు

సైగాన్, మే 16 : అమెరికా విమాన వాహక నౌక యు. ఎస్. ఎస్. పరటోగా పశ్చిమ పసిఫిక్‌ను చేరుకొన్నదని, దీనితో అమెరికా సప్తమ నౌకా దళంలో యుద్ధ విమాన వాహక నౌకల సంఖ్య మొదటిసారిగా ఆరుకు పెరిగిందని నౌకా దళ ప్రతినిధి నిన్నక్కడ తెలియజేశారు.

50 నుంచి 60 వరకు జెట్ ఫైటర్ బాంబర్ విమానాలు ఉన్న ఈ పరటోగా నౌక వియత్నాం తీరంలోని యాంకీ కేంద్రం వేపుగా వెళుతోందని ఆ ప్రతినిధి చెప్పారు.

1965—69 కాలంలో సప్తమ నౌకా దళంలో ఆయిదు విమాన వాహక నౌకలు ఉన్నాయని, ఆ దళంలో ఆరు విమాన వాహక నౌకలు ఉండడం ఇదే మొదటిసారి అని ఆ ప్రతినిధి తెలిపారు.

అట్లాంటిక్ నౌకా దళం నుంచిమూడు డిస్ట్రాయర్ల ఒక చోదిత రాకెట్ యుద్ధ నౌక కూడా టోంకిన్ ఆఖాతంలోని సప్తమ నౌకా దళాన్ని చేరాయని ఆ ప్రతినిధి అన్నారు.

వియత్నాం తీరంలో ఇప్పుడు 60 నుంచి 65 వరకు అమెరికన్ యుద్ధ నౌకలు ఉన్నాయని, రెండవ ప్రపంచ యుద్ధానంతరం అమెరికా నౌకా బలం ఇంత పెద్ద ఎత్తున మోహరించడం ఇదే మొదటిసారి అని నౌకా దళ వర్గాలు చెబుతున్నాయి. ఈ నౌకలలో 41 వేల మంది మెరైన్ సైనికులు ఉన్నారు. 7 అమెరికన్ యుద్ధ విమానాల కూల్చివేత

ఉత్తర వియత్నాంపై పెద్ద ఎత్తున విమాన దాడులను పునః ప్రారంభించిన మొదటి మూడు రోజుల్లోను ఉత్తరాది వియత్నాం పరులు కనీసం 7 అమెరికన్ యుద్ధ విమానాలను కూల్చి వేశారని అమెరికా సైనిక కార్యాలయం నేడు ఒప్పుకొన్నది.

12 మంది సైనికులు మృతులైనట్లు మరో 12 మంది కనబడడమో జరిగిందన్నారు.

అదే కాలంలో అంటే మే 10 నుంచి 12 వరకు అమెరికా విమానాలు 12 మిగ్ విమానాలను కూల్చివేశాయి.

ఏప్రిల్ 6వ ఉత్తర వియత్నాంపై బాంబింగ్‌ను పునఃప్రారంభించిన తర్వాత 19 విమానాలు ఉత్తర వియత్నాంలో కూల్చివేయబడినాయని, 23 మంది అమెరికన్లు జాడ తెలియలేదు. అదేకాలంలో దక్షిణ వియత్నాంలో 25 విమానాలు, 38 హెలికాప్టర్లు కూల్చివేయబడ్డాయని 64 మంది అమెరికన్లు మరణించారని అమెరికా సైనిక కార్యాలయం తెలిపింది.

హ్యూ వద్ద చౌకీ సైగాన్ సేనల వశం

సైగాన్, మే 16: హ్యూ నగరానికి 15 కిలో మీటర్ల పశ్చిమంగా వున్న కీలకమయిన చౌకీ బాస్తోగ్రిని దక్షిణ వియత్నాం సేనలు నిన్న తిరిగి వశపరచుకొన్నాయని సైగాన్ సైనిక కార్యాలయం వారు తెలియజేశారు.

280 మంది ఉత్తర వియత్నాం సైనికులను దక్షిణ వియత్నాం సైన్యం హతమార్చినదని సైగాన్ రేడియో వెల్లడించింది. ప్రభుత్వ సేనలు మొన్న ఈ చౌకీ పై దాడి జరిపాయి. నిన్న మధ్యాహ్నం చౌకీని పట్టుకోగలిగాయి.

జపాన్‌లోని అమెరికా సేనలు

వియత్నాంకు తరలించడానికి

టోక్యో ప్రభుత్వం వ్యతిరేకత

టోక్యో, మే 16 : జపాన్ భూభాగంలో మకాం చేసి ఉన్న అమెరికన్ సేనలను వియత్నాం లేదా ఆసియాలోని ఇతర ప్రాంతాలలో యుద్ధ చర్యలకు వినియోగించడానికి జపాన్ అనుమతించబోరని జపాన్ విదేశాంగ మంత్రి తాసోవో ఫుకూడా నిన్న స్పష్టం చేశారు.

ప్రధాని ఫుకూడాపార్టీకు పార్లమెంటులో ఒక రంజన శ్రీ ఫుకూడా మాట్లాడుతూ వియత్నాం పోరాటం జపాన్‌కు చాలా దూరంలో జరుగుతోందని, జపాన్‌లోని అమెరికా సైన్యాన్ని అక్కడకు తరలించే సమస్య ఉత్పన్నమయితే జపాన్ అందుకు అభ్యంతరం చెప్పగలదని అన్నారు.

విజయవాడలో చిన్న అగ్నిప్రమాదం

విజయవాడ, మే 16: స్థానిక కొత్త పేటలో నిన్న సాయంకాలం 4 గంటల ప్రాంతంలో కొండగుట్టపై గల పూరిపాక ఒకటి అగ్ని ప్రమాదానికి గురి అయింది. అగ్నితత్రిమ్మా యింట్లకు సమీపించక ముందే ఆర్పి వేయటం జరిగింది.

స్వర్గీయ సంజీవయ్యకు ఆంధ్ర ఎం. పి. ల జోహార్లు

న్యూఢిల్లీ, మే 16: కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య మృతి పట్ల ఆంధ్రకు చెందిన ఎం. పి. లు నిన్న యిక్కడ సంతాపాన్ని ప్రకటించారు.

ఈ పార్లమెంటుసభ్యులు ఒక సంతాప తీర్మానంలో కేంద్రంలోను రాష్ట్రంలోను వివిధ హోదాలలో శ్రీ సంజీవయ్య చేసిన సేవలు, దళిత జాతుల పట్ల ఆయనకు గల కర్తవ్య దీక్ష ప్రతి ఒక్కరికి ఆదర్శమని పేర్కొని తుణ్ణి చేశాయని ప్రజల హృదయాలలో ఆయన శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్నారని జోహార్లు అర్పించారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా : శ్రీ దాస్ నిర్ణయం

భువనేశ్వర్, మే 16: ఒరిస్సా ముఖ్యమంత్రి పదవిలో తాను కొనసాగాలనని శ్రీ నిత్యానందదాస్ అధికార యునైటెడ్ ఫ్రంట్‌కు తెలియజేశారు.

ఒరిస్సా జిల్లాలలో పర్యటన తరువాత ఆయన నిన్న తిరిగి పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలోనే యీ విషయం ఫ్రంటుకు తెలిపానని వెల్లడించారు.

కారణం చేతనే, కొత్త నాయకుని ఎన్నికకై మే 20 వ తేదీ యునైటెడ్ ఫ్రంట్ శాసనసభ్యుల సమావేశం జరుగుతుందట్లు పత్రికలలో వస్తున్నవి. తమకు ఆశ్చర్యం కలిగించలేదు అని అన్నారు. కొత్త నాయకుని ఎన్నికకు ప్రయత్నం జరగటం తమకు హర్షణీయమేనని ఆయన అన్నారు.

జూన్‌లో శ్రీమతి గాంధి విదేశాల పర్యటన

న్యూఢిల్లీ, మే 16: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జూన్‌లో స్వీడన్, చెకోస్లావేకియా, హంగరీ దేశాలను సందర్శించి గౌరవ సేవిస్తుట అధికారికంగా ప్రకటించారు. ఆయా దేశాల ప్రభుత్వాలు చాలా కాలం క్రితం పంపిన ఆహ్వానాలను అంగీకరించి ప్రధాని యీ పర్యటన జరుపుతున్నారు.

ఉ. వియత్నాం నదుల్లో మందుగుండు పాతరలు

అమెరికా రక్షణ శాఖ ప్రకటన

వాషింగ్టన్, మే 16 : ఉత్తర వియత్నాంలోని నదీ మార్గాల ద్వారా సప్లయిల తరలింపును నిరోధించడం కోసం కొన్ని నదులలో తాము మందుగుండు పాతర్లను నాటినట్లు అమెరికా రక్షణశాఖ నిన్న ప్రకటించింది.

ఉత్తర వియత్నాంలో పంతెనలు, రైలు మార్గాలు, రహదారులు, మొదలయిన రవాణా మార్గాలను ధ్వంసం చేసే కృషిలో భాగంగా జల మార్గాలలో మందుగుండు పాతర్లను పెట్టడం జరిగిందని రక్షణశాఖ ప్రతినిధి జెర్రీ ఫిజిస్ చెప్పారు.

కోంటమ్‌కు మైలున్నర దూరంలో కమ్యూనిస్టు సేనల

సైగాన్, మే 16 : కమ్యూనిస్టు టాంకులు నిన్న కోంటమ్ నగరానికి మైలున్నర దూరంలోకి వచ్చినట్లు వార్తలు అందాయి. 19వ రహదారికమ్యూనిస్టు దళాలు విచ్ఛిన్నం కావించాయని, ఆ రహదారిని బాగు చేయు ప్రయత్నించిన ప్రభుత్వ సేనలపై ఆకస్మిక దాడులు జరిపారయని కూడా తెలిసింది.

భ దతామండలికి రష్యా లేఖ

న్యూయార్క్, మే 16 : ఉత్తర వియత్నాం లేవులో మందుగుండు పాతర్లను నాటడం సమితి నియమావళి క్రింద సమంజసమేనంటూ అమెరికా చేస్తున్న వాదన పూర్తిగా అసంబద్ధమయినదని సోవియెట్ యూనియన్ భద్రతా మండలికి మే 11వ వ్రాసిన లేఖలో స్పష్టం చేసింది.

పశ్చిమబెంగాల్లో తీవ్ర అనావృష్టి

లోక్‌సభలో సమరగుహ వెల్లడి

న్యూఢిల్లీ, మే 16: పశ్చిమ బెంగాల్ గ్రామాలలో ప్రస్తుతం తీవ్రమైన అనావృష్టి పరిస్థితి నెలకొని వున్నదనీ, యిప్పటికే కొందరు మరిపోయారనీ నిన్న లోక్‌సభలో పోలిస్తున్న సభ్యుడు శ్రీ సమరగుహ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం చేస్తున్న సహాయక చర్యలను గురించి ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం వివరాలను సేకరిస్తున్నదని త్వరలో ఒక ప్రకటన చేస్తుందనీ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి రాజబహదూర్ తెలిపారు.

5వ ప్రణాళిక

కేంద్ర మంత్రివర్గం చర్చ

న్యూఢిల్లీ, మే 16 : 5వ పంచవర్ష ప్రణాళిక పట్ల అనుసరించవలసిన వైఖరి గురించి కేంద్ర మంత్రివర్గం నిన్న యిక్కడ చర్చించినట్లు తెలిసింది.

ఈ నెలాఖరుకు ఇక్కడ జరిగేజాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో కూడా అయిదవ ప్రణాళిక గురించి చర్చిస్తారు 5వ ప్రణాళికలో ప్రజల కనీస అవసరాలను తీర్చాలంటే 6000 నుంచి 7500 కోట్ల రూపాయల వరకు వనరులను సమీకరించవలసివుంటుందని ప్రణాళిక సంఘం సూచించివున్నది.

పోలీసు సిబ్బందికి హోంమంత్రి ప్రశంస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 16 : ప్రముఖ నక్సలైట్ నాయకులు మాణిక్యన్న అనే టి. మూర్తయ్య, లింకన్న అనే కె. జి. సత్యమూర్తి పోలీసులతో జరిగిన సంఘర్షణలో మృతి చెందారు. నక్సలైట్ ప్రముఖ నాయకులు ఇద్దరిని గాలించి పట్టుకోవడంలో పోలీసు సిబ్బంది చాక చక్యముతో, ధైర్య సాహసాలతో వ్యవహరించినందుకు వారిని అభినందిస్తూ రాష్ట్ర ఆంతరంగిక శాఖామంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు ఒక ప్రకటన చేశారు.

పోలీసు సిబ్బంది మున్ముందు కూడా ప్రజా సేవలో అప్రమత్తంగా ఉండ గలరని ఆయన ఆశాభావం ప్రకటించారు. నక్సలైట్ బెడద ఉన్న ప్రాంతంలో తాము త్వరలో పర్యటించనున్నట్లు శ్రీ కృష్ణమూర్తి నాయుడు తెలియ చేశారు.

గుంటకల్ బెంగుళూరు బ్రాడ్‌గేజ్ లైను

రైల్వే శాఖ మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మే 16: కన్యాకుమారి నుండి హైదరాబాద్ మీదుగా ఢిల్లీకి, యింకా పైకి వెళ్లే బ్రాడ్‌గేజ్ రైలు మార్గం గురించి లుప్పటం రైల్వే మంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నట్లు రాజ్య సభలో శ్రీ కుమారన్ వేసిన ప్రశ్నకు సమాధానంగా రైల్వేమంత్రి నిన్న తెలియజేశారు.

గుంటకల్ నుండి బెంగుళూరు వరకు గల మీటర్‌గేజ్ రైలు మార్గాన్ని బ్రాడ్‌గేజ్‌గా మార్చే కార్యక్రమాన్ని రైల్వే బోర్డు మంజూరు చేసినట్లు కూడా ఆయన తెలిపారు

వే. 31 వ మరి కొందరు బందిపోటు దొంగలచే ఆయుధ విసర్జనం

జయప్రకాశ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 16 : మధ్యప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్ ప్రాంతంలోను, ఉత్తర ప్రదేశ్‌లోనూ పేరుమోసిన బందిపోటు దొంగలు మే 31 వ తేదీన ఆయుధ విసర్జనం చేయుదానికి అంగీకరించారని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ పరిస్థితులలో బందిపోటు దొంగలు లొంగిపోవడానికి మే 15 వ తేదీలోగా ఇచ్చిన గడువును మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథి మే 31 వ తేదీవరకు పొడిగించ నున్నారని తాము ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు

శ్రీ జయప్రకాశ్ బందిపోటు దొంగలతో చర్చలు జరిపి, మొన్న రాత్రి ఇక్కడకు తిరిగి వచ్చారు.

పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర వడగాడ్పులు: 16మంది మృతి

కలకత్తా, మే 16 : పశ్చిమబెంగాల్‌లో వడగాడ్పులవలన యింతవరకు 16 మంది మరణించినట్లు అధికారవార్తల వలన తెలుస్తున్నది. వీరిలో 9 మంది పాత్ర పూరులో మరణించారు.

వేడు బర్దవాన్ జిల్లాలోని దుర్గాపూర్ లో ఉష్ణోగ్రత 120.8 డిగ్రీలు ఫారన్‌హీట్ వున్నది. విశ్వకర్మ నగర్‌లో ఒక బాలుడు వేడికి ప్రాణాలు విడిచాడు.

వేసిన ప్రశ్నకు సమాధానంగా రైల్వేమంత్రి నిన్న తెలియజేశారు.

ప్రముఖుల ప్రశంసలు!

సంపూర్ణ రామాయణాన్ని చూస్తున్నప్పుడు నాకు హృదయం ద్రవించింది. కన్నీళ్ళు వచ్చేశాయి. నాకాయన అన్ని నవ్వు వేషాలు కూడా చాలా బాగా కనపడుతూ ఉన్నాయి. కథ కడుపు చక్కగా నడిచింది. సంగీతం ఉదాత్తంగానూ, మనోరంగానూ ఉంది. కళాకారులు సాంకేతిక నిపుణులు, ప్రతి ఒక్కరూ హృదయ పూర్వకంగా ప్రేమించి, శ్రద్ధగా, ప్రేమగా సంపూర్ణ రామాయణాన్ని చూపించారు.

నాయకన్న, నాయకురాలు నూకల చిన్నసత్యన్నారాయణ, కళ్ళ సంగీత దర్శకుల ప్రస్తుత తిలయాత్ర

సంపూర్ణ రామాయణము

లక్ష్మీ పిక్చర్స్

కిషోర్ కుమార్

మన అందరికీ ఇష్టమైన నటుడు-గాయకుడు కిషోర్ కుమార్ తన మేనల్లుడికి 12వ జన్మదిన సందర్భంలో ఒక నెల్కో సోనా బహుకరించారు.

ఇప్పుడు కిషోర్ కుమార్, ఆశ్చర్య పోతూ ఏ మంటున్నారో తెలుసా ?

"నామేనల్లుడు తనముందు నేను పాడే బదులు, నెల్కో సోనా లోనే నాపాట వింటే బాగుంటుంది అంటాడు !

ఇండియాలోని 2-బ్యాండ్ల ట్రాన్సిస్టర్స్ అన్నిటికన్న మంచి రేడియో నెల్కో సోనా

తి వేసనల్ రేడియో & ఎలక్ట్రానిక్స్ కం. లిమిటెడ్

కలకత్తా • కోయంబత్తూరు • ఢిల్లీ • పుణెలో

Creative Unit-271

గంటల పంచాంగం

శ్రీ సర్వధారి సం. నిజ వైశాఖ శుద్ధ. పంచమి
1972వ సం. మే 17 బుధవారం
సూర్యోదయం: తె. పంచమి: సా. 7.22, సూర్యాస్తమయం: సా. 7.29, వర్జ్యం: ఉ. 7.55 మొదలు 9.27 వరకు. రా. 3.27 మొదలు 5.03 వరకు
1972వ సం. మే 18 గురువారం సూర్యోదయం: తె. 6.32, సూర్యాస్తమయం: సా. 7.23 వర్జ్యం: లేదు.

ఆంధ్రపత్రిక

ఒకలేయని యొకరించిన
నరవర యప్రియము తన మనంబునకును దా
నొరులకు నాచ సేయకునికి
పరాయణుడు పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ శర్వధారి సం. నిజ వైశాఖ శుద్ధ. పంచమి
బుధవారం

భుట్టో అవస్థ

—:o:—

ముర్రే ఒప్పందం అనంతరం గూడా శ్రీ భుట్టో ఇంకా ఏదో అవస్థ పడుతూనే ఉన్నారు. ఈ లోగా ఆయన సైన్యం యుద్ధ విరమణ ఉల్లంఘనలు అధికం చేస్తున్నది. ఏదో అల్పసంఘటనలయితే, చూచీ చూడకుండా ఊరుకోవచ్చు. కాని తిత్వాల్ రంగంలో జరిగిన సంఘటనల వంటివి అల్పమైన సంఘటనలు అనడానికి లేదు. ముర్రే ఒప్పందం తరువాత ఈ సంఘటనలు జరగడం అంటే, ఇవి శ్రీ భుట్టోకు తెలిసి జరుగుతున్నాయా, తెలియకుండా జరుగుతున్నాయా అన్న ప్రశ్న ఉదయించడం సహజం. తెలిసి జరుగుతుంటే, శ్రీ భుట్టో అతి ప్రమాద భూయిష్టమైన ఆట ఆడుతున్నట్లు భావించవలసి ఉంటుంది. ఆయనకు తెలియకుండా జరుగుతూ ఉంటే, ఆయన ఆ తన సైన్యాన్ని అదుపులో పెట్టుకొనవలసి ఉంటుంది. ఈ రెండు పద్ధతులలో ఏ పద్ధతి ప్రకారం ఆ సంఘటనలు ఆ ఉల్లంఘనలు జరుగుతున్నా, అటువంటి ఉల్లంఘనలను గట్టిగా దండించవలసిందని భారత్ సైన్యాలకు ప్రమత్తం ఆదేశాలు ఇవ్వడం అత్యంతము సముచితమైన విషయం అని చెప్పవలసి ఉంటుంది.

ఇటువంటి విషయాలలో అజాగ్రత్తగాని, చూచీ చూడనట్టు ఊరుకొనడంగాని పనికిరాదు. పాకిస్తాన్ సైన్యం ఈరకమైన ఉల్లంఘనలకు ఏకారణం చేత దిగుతున్నది అన్నది. మనకు అనవసరం. మనకు కావలసింది ఒక్కటే. ఆ సైన్యం తన హద్దులలో తాను ఉండాలి అంతేగాని ఉల్లంఘనలకు దిగడం వంటి పనికిమాలిన చర్యలకు దిగితే, ఆ చర్యలను గట్టిగా ఎదుర్కొనడమేగాక శక్తివంతంగా అవధా బెడ్డ్యాన్ని దండించవలసి గూడా ఉంటుంది.

ఇటువంటి పరిస్థితిలో ఉన్న ప్రమాదాలను పాకిస్తాన్ అధ్యక్షుడు గ్రహించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే భారతదేశంతో పాకిస్తాన్‌కు ఉన్న సమస్యల పరిష్కారానికి సుగమమైన మార్గం ఏర్పడుతుంది. అటువంటి మార్గం ఏర్పడ్డానికి వ్యతిరిక్తమైన పనులు కొన్ని జరుగుతున్నప్పుడు పాకిస్తాన్ అధ్యక్షుడు చూస్తూ ఊరుకున్నా లేక ఏవో హేతుకల్పనలుచేసి ఆ సైన్యాన్ని సమర్థించబోయినా ఫలితం ఉండదు. పాకిస్తాన్‌లో అధికారంలో మనుష్యులు మారారు గాని, విధానాలు మారలేదన్న భావం సర్వేసర్వత్రా ఏర్పడిపోతుంది. దీనిని పాకిస్తాన్ అధ్యక్షుడు చూచుకోవలసి ఉంది.

భారత ఉపఖండంలోని యదార్థ పరిస్థితులను పాకిస్తాన్ అధ్యక్షుడు గాని, ఆయన సైన్యం గాని పాటించి ఉన్న పక్షంలో ఇటువంటి అపసవ్యాల చర్యలకు దిగి ఉండటంలో ఉన్న సంబంధత వారికి గోచరించి ఉండేది. ఉపఖండం పరిస్థితి పట్ట పగలులాగా కళ్ళకు కట్టినట్లు కన్పిస్తున్నా, దానిని గ్రహించరాదనే స్థితిలోనే ఇంకా పాకిస్తాన్ అధ్యక్షుడు ఉన్నట్లు కన్పిస్తుంది. ఇటీవలి టెలివిజన్ గోష్ఠిలో ఆయన ప్రదర్శించిన ధోరణి అట్లాగే ఉంది. ఆ ధోరణివలన పనులు జరగవు. పాకిస్తాన్ మిత్రులు గూడా ఇప్పుడు ఉపఖండంలోని వాస్తవ పరిస్థితులు కాదనగా స్థితిలో లేరు. అమెరికా బంగ్లాదేశ్‌ను గుర్తించడంలో ఉన్న అర్థం ఇదే. ఆ అర్థాన్ని ప్రపంచంలో ఇంత వరకు 71 రాజ్యాలు గుర్తించాయి. శ్రీ భుట్టో కళ్ళుమూసుకుంటున్నంత మాత్రంతో ఆ పరిస్థితి అక్కడ లేకుండా పోదు.

అందుకే శ్రీ భుట్టో ఉపఖండం వాస్తవ పరిస్థితులను గుర్తించగలిగి నప్పుడు సర్వథా విశదమై ఏమి మార్గాన్ని అనుసరించాలో కన్పిస్తుంది. వాస్తవాలకు భిన్నమైన మార్గాన్ని ఎంత గట్టిగా అనుసరిద్దామనుకున్నా, దానికోసం బహు కుతర్కాలను కల్పన చేసుకున్నా, లేక వృథా పొద్దత్యాన్ని ప్రదర్శించినా, అవి పని చేయవు. అవి పని చేసేందుకు వీలైన స్థితి ఉపఖండంలోనూ లేదు; ప్రపంచంలోనూ లేదు.

—:o:—

ఫిజీకి భారత్ కాన్సు

న్యూఢిల్లీ, మే 16 : కొత్తగా ఎన్నికయిన ఫిజీ పార్లమెంటుకు సభాపతి అనసాన్ని భారత ప్రభుత్వం కాన్సుగా యిచ్చింది.

ఎం. పి.లకు రైల్వేమంత్రికి మధ్య చర్చలపై విభిన్న ప్రకటనలు

లోక్‌సభలో సంఘటన: బరవునీ జంక్షన్ కార్మికుల సమస్యపై ప్రధాని జోక్యానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 16 : రైల్వేమంత్రి శ్రీ హనుమంతయ్య ఇంటికి ముగ్గురు మిత్రవాద కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ సర్జూపాండే, శ్రీ భోగేంద్రఝా మొన్న వెళ్ళినప్పుడు, వారికీ, మంత్రికి మధ్య జరిగిన సంభాషణలపై ఉభయ పక్షాల వారు నిన్న లోక్‌సభలో విభిన్న ప్రకటనలు చేశారు.

బరవునీ జంక్షన్ రైల్వే కార్మికులసమస్యను గురించి మాట్లాడడానికి వీరు రైల్వేమంత్రి ఇంటికి వెళ్ళారు.

ఈ కార్మికులకు బాధించబోమని కార్మిక మంత్రి హామీ యివ్వగా, రైల్వేమంత్రి ఇందుకు నిరాకరించారనీ, పలువురిని సస్పెండ్ చేశారనీ శ్రీ ఝా చెప్పారు.

శ్రీ బెనర్జీ దీనికి సంబంధించిన మరో విషయాన్ని ప్రస్తావించ దలచు కున్నప్పుడు ఒక్కమారుగా పలువురు సభ్యులు లేచి మాట్లాడ దలుచుకున్నారు. అంత ఉపసభాపతి శ్రీ సెల్ లీ విషయాన్ని విలేపేసి సూచ్యక్రమం లోనికి వెళ్ళిపోయారు.

కాని కమ్యూనిస్టు సభ్యులు సూచ్య కార్యక్రమాన్ని సాగనీయ లేదు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజబహదూర్ కమ్యూనిస్టు సభ్యుల వద్దకు వెళ్ళి, వారిని ప్రశాంత పరచాలని చూశారని ఈ విషయాన్ని ప్రధాని దృష్టికి తేగలనని కూడా శ్రీ రాజబహదూర్ హామీ ఇచ్చారు.

అంత శ్రీ ఇంద్రజిత్ గుప్తా (సి.క.) మాట్లాడుతూ లోక్‌సభ సీనియర్ సభ్యులు ముగ్గురు శ్రీ హనుమంతయ్యను కలిసికొనడానికి వెళ్ళగా, అక్కడ వారికి కలిగిన పరాభవాన్ని ప్రస్తావించాలని శ్రీ బెనర్జీ భావించారు. ఆ ముగ్గురినీ మంత్రి "బయటికి వెళ్ళిపొండి"అన్నారన్నారు.

మధ్యాహ్న భోజనాల ఆనంతరం లోక్‌సభలో శ్రీ హనుమంతయ్య ఒక ప్రకటన చేస్తూ, మొన్న తమ ఇంటికి శ్రీ బెనర్జీ, పాండే, ఝా వచ్చి, తమను కలిసికున్నారని అంగీకరించారు. వారు బరవుని జంక్షన్ కార్మికులకు సంబంధించిన విషయాలపై కూడా చాలసేపు సంభాషణలు జరిపారని తమతో చెప్పారు.

ఈ సంభాషణ ఎంతో సుహృద్భావపూర్వక వాతావరణంలో జరిగిందనీ, వారికి తాము టీ, కాఫీ, కోకోకోలా ఇచ్చామనీ అన్నారు. కార్మికులు చట్ట విరుద్ధంగా సమ్మెకు దిగారనీ, అందుచేత రైల్వేకు రు 4 కోట్ల నష్టం వచ్చిందనీ, అంత నష్టం కలుగజేసిన వారికి కొంత శిక్ష విధించక తప్పదనీ అయినా వారి సర్వీసులలో అంతరాయాన్ని నివారించే విషయం పరిశీలించ వచ్చునని సభ్యులకు తాము తెలిపామని చెప్పారు. అయితే ఈ విషయమై ఏ చలువైన నిర్ణయం తీసుకునేముందు రైల్వే బోర్డును తాము సంప్రదించవలసి ఉంటుందన్నారు.

దర్జన్యాలకు దిగిన కార్మికులపై కేవలం ఉపసంహరించే అధికారం తమకులేదనీ, కాని కార్మికులు, మేనేజిమెంటు ఒక అంగీకారానికివస్తే, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించవచ్చునని అన్నారు.

మితవాద కమ్యూనిస్టు సభ్యులతో మొన్న జరిగిన సంభాషణలు ఎంత సుహృద్భావపూర్వకంగా జరిగాయో శ్రీ హనుమంతయ్య వివరిస్తూ ఢిల్లీకి వచ్చిన బరవునీ కార్మికుల సమావేశంలో తమను మాట్లాడవలసినదిగా కోరారనీ, ఆ విధంగా తాము చేశామనీ, తమ ఇంగ్లీషు ప్రసంగాన్ని శ్రీ ఝా హిందీలోనికి అనువదించారని అన్నారు.

కాని ఈ సంభాషణల్ని శ్రీ పాండే, శ్రీ ఝా పూర్తిగా విభిన్నమైన ప్రకటన చేశారు. చర్చలు సుహృద్భావ పూర్వకంగానే ప్రారంభమయ్యాయి కాని, ఆ తర్వాత రైల్వే మంత్రి మొరటుగా వ్యవహరించి, అమానవీయమైన భాషను ఉపయోగించారన్నారు.

ఈ సమస్యను ఇంతతో అంతం చేయాలని సభాధ్యక్షులు భావించారు కాని ఏమి జరిగిందీ సభవారికి పూర్తిగా తెలియాలని కమ్యూనిస్టు సభ్యుల పట్టుబట్టారు. చివరకు అంతంచేయాలని సభాధ్యక్షుని ప్రయత్నం, కొనసాగించాలని సి. పి. ఐ. సభ్యుల ప్రయత్నం చేయడంలో సభ్యులు ఏమి హామ్లాడారో కొన్ని సమయాలలో స్పష్టంగా వినపడలేదు.

మితవాద కమ్యూనిస్టువర్గ నాయకుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా ఈ దశలో జోక్యం చేసికొని మొన్నటి సంఘటనలపై ఆరోపణలు, ప్రత్యారోపణలకు స్వస్తి చెప్పాలన్నారు. విభజనైన సమస్య సమ్మెచేసిన ఐదువేల మంది కార్మికుల పర్వీసుకు అంతరాయం కలగకుండా చేయడంలో ప్రభుత్వం ఏమి చేయదలచింది అన్నారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజ బహదూర్ హామ్లాడుతూ, ఇది కార్మిక వివాదానికి సంబంధించిన విషయమన్నారు. ఈ సమస్య పరిష్కారానికి సభ తగినచోటు కాదంటూ, రైల్వే మంత్రితో మితవాద కమ్యూనిస్టు సభ్యులు సభకు వెలుపల మరో మారు సంభాషణలు జరపాలని మాలించారు. తాము మళ్ళీ రైల్వే మంత్రిని ఎప్పుడూ కలుసుకోవలసి శ్రీ ఝా కోపంతో చెప్పారు.

ఈ వివాదంలో ప్రధాన మంత్రి జోక్యం చేసికోవాలని శ్రీ గుప్తా సూచిస్తూ, ప్రధాని జోక్యం చేసికొనకపోతే, ఈ విషయాలన్నీ తాము సభలో మరల ప్రస్తావించగలమని చెప్పారు. అంత ఈ విషయంపై చర్చ ముగిసింది.

రష్యాతో వాణిజ్యంలో భారత్‌కు అట్టే మిగులు డబ్బు లేదు

రాజ్యసభలో మంత్రి శ్రీ మిశ్రా వివరణ: ముఖ్యమైన చాలా సరుకులు దిగుమతి చేస్తున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, మే 16 : రష్యాతో రూపాయల లెక్కన జరుపు తున్న వాణిజ్యములో భారత్‌కు డబ్బు రూపేణా అట్టే మిగుళ్ళు లేవని విదేశీ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నిన్న రాజ్యసభలో చెప్పారు.

శ్రీ ఎం. కె. మెహతాకు సమాధానమిస్తూ రష్యనుండి చాలా ముఖ్యమైన సరుకులను మనము దిగుమతి చేసుకుంటున్నామని, అందుచేత మనకు అట్టే విదేశీ నాణెం అవసరం లేదని మంత్రి చెప్పారు. రష్యనుండి దిగుమతి చేసుకునే సరుకులు లేనిచో తాము వెల్లడించదలచలేదన్నారు.

జింకు, సీసము, రాగి, న్యూస్‌ప్రింట్ వంటి ముఖ్య పదార్థాలు కొన్నిటిని సరఫరా చేసేందుకు రష్యా అంగీకరించిందని, దేశ పర్యావసరాలను తీర్చుకునేందుకు వీటిని దిగుమతి చేసుకుంటున్నామని శ్రీ మిశ్రా చెప్పారు.

రష్యా తాను సరఫరా చేసే సరుకులకు ప్రపంచ మార్కెట్ ధరలకంటే ఎక్కువ ధరలు తీసుకుంటున్నదా అని అడుగగా చాలా పందర్భాలలో హెచ్చుగా నిలువ మారని కరెన్సీలు చలామణి అయ్యే ప్రాంతాలలో తీసుకునే ధరలు కంటే చాలా తక్కువ ధరలతో భారతదేశము రష్యనుండి సరుకులను తీసుకుంటుని మంత్రి చెప్పారు. రష్యాతో కుదుర్చుకున్న రూపాయలలో వాణిజ్యపు ఒప్పందం క్రింద రష్యా తనుగాని, లేదా మన దేశానికి గాని అనుకూలంగా ఏదైనా మిగులు డబ్బు వుంటే ఆ డబ్బును విదేశీ ద్రవ్యంగా మార్చాలనుకునే వీలులేదని కూడా ఆయన చెప్పారు.

శ్రీ ఏ. జి. కులకర్ణి డి సమాధానమిస్తూ తాము యిటీవల మాస్కోలో చర్చలు జరిపి నప్పుడు కార్మికులు ఎక్కువగా వుండే పరిశ్రమలను వెలకొల్పడంలోని అంతేతిక పరిజ్ఞానమును, యంత్రాలను సరఫరా చేయడం ద్వారా భారత్‌కు సహాయం పడేందుకు రష్యా అంగీకరించిందని శ్రీ మిశ్రా చెప్పారు. అలాంటి పరిశ్రమల పథకాలను ప్రభుత్వము యిప్పుడు పరిశీలిస్తున్నదన్నారు.

భారతదేశం నుండి కొన్ని సరుకులను రష్యా యితర దేశాలకు అమ్ముతున్నదని శ్రీ లోకనాథమిశ్రా చేసిన ఆరోపణను మంత్రి ఖండించారు. కొన్ని తూర్పు దేశాలు భారతీ నుండి ఖరీదు చేసిన సరుకులను మలువుగా విలువ చూపని కరెన్సీ దేశాలకు అమ్ముతున్నాయని వీర్యదులు వున్నాయని అయితే రష్యాపై అలాంటి వీర్యదు మనకు లేదని ఆయన చెప్పారు.

1970—71లో రష్యా నుంచి మొత్తం రు. 104.68 కోట్ల మేరకు భారత్ దిగుమతులు చేసుకున్నదనీ, మొత్తము రు 209.85 కోట్ల మేరకు రష్యాకు ఎగుమతులు చేసిందని మంత్రి శ్రీ మిశ్రా చెప్పారు.

—:o:—

ప్రభుత్వం దిగుమతి చేసుకొనే క్రూడ్‌ఆయిల్: విదేశనూనెసంస్థలచే పరిశుద్ధి చేయించడంలో చిక్కులు

న్యూఢిల్లీ, మే 16 : ప్రభుత్వం దిగుమతి చేసుకునే క్రూడాయిలును విదేశీ నూనె కంపెనీలు శుద్ధిచేయడానికి నూనె శుద్ధి కర్మాగారాలు సంబంధించిన ఒప్పందాలు ప్రతిబంధకంగా వున్నాయని న్యాయశాఖ పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నిన్న రాజ్యసభలో తెలిపారు.

శ్రీ ఎ. జి. కులకర్ణి, ఇంకా ఇతరుల ప్రశ్నలకు సమాధానం చెప్పుతూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ దిగుమతి చేసుకునే క్రూడ్‌ను విదేశీ నూనె కంపెనీలచే శుద్ధి చేయించాలని ప్రభుత్వం అనుకున్నదని ఆయన చెప్పారు. అయితే నూనెశుద్ధి కర్మాగారాలకు సంబంధించిన అంతర్జాతీయ ఒప్పందంలో ఈ కంపెనీలు తమకు కావలసిన క్రూడ్‌ను తామే తెప్పించుకోవచ్చునే అంశం ఒకటి వున్నదని, ఈ ఒప్పందాలు ఉభయ పక్షాలకూ పర్తించేటటువంటివని ఆయన చెప్పారు.

క్రూడ్ ధర పెంచాలన్న విదేశ నూనె సంస్థల కోర్కెలను ప్రభుత్వం ఆమోదించలేదనీ, పూర్వంకంటె ప్రాతిపదికపైనే విదేశమారక ద్రవ్యాన్ని ప్రభుత్వం విడుదల చేస్తున్నదనీ శ్రీ గోఖలే చెప్పారు. అయితే నూనె సంస్థలు హెచ్చు ధర వల్ల తక్కువ క్రూడ్ ఆయిల్‌ను తక్కువగా దిగుమతి చేసుకొంటున్నాయన్నారు. వస్తువులను దిగుమతి చేసికొనడం ద్వారా ఈ పరిస్థితిని ఎదుర్కొనాలని ప్రభుత్వం నిశ్చయించింది.

అనుబంధ ప్రశ్నలకు మంత్రి జవాబు చెప్పుతూ క్రూడ్‌ఆయిల్‌కు నూనెసంస్థల కోరే హెచ్చు ధరలను తెల్లించడంవల్ల క్రూడ్‌ను దిగుమతి చేసికొనడం చవక అవ్వాలని అన్నారు.

మరో ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, భారతదేశం దిగుమతి చేసుకొంటున్న క్రూడ్‌ను పరిశుద్ధిచేయాలని ఈ కంపెనీలపై భారత ప్రభుత్వం ఒత్తిడి చేస్తుందని కాని ఉభయ ఒప్పందాలు కట్టుబడి ఉండవలసిన అంతర్జాతీయ ఒప్పందం ఉన్నదని అన్నారు.

నూనె పరిశుద్ధి ఒప్పందాలను సవరించడానికి ప్రభుత్వం ఎందుకు పూనుకోలేదని శ్రీ సుబ్రహ్మణ్య నిగాబ్ అడుగగా, ప్రభుత్వం యీ ఒప్పందాలో మార్పు చేయాలని కంపెనీలను కోరుతూనే ఉన్నదనీ, కాని నూనె ఉత్పత్తి చేసే దేశాలు నూనె కంపెనీలు కలిసి కట్టుగా ఉన్నందువల్ల చిక్కు ఏర్పడుతోందనీ అన్నారు.

సాలీనా మన దేశానికి రెండు కోట్ల టన్నుల క్రూడ్ ఆయిల్ అవసరం. కాగా, ఇప్పుడు మన దేశంలో 75 లక్షల టన్నుల క్రూడ్ మాత్రం ఉత్పత్తి కొనసాగుతున్నారు.

పెట్రోలియం వస్తువుల ఉత్పత్తిపై రష్యా, రుమేనియాలతో ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నదని కూడా మంత్రి తెలిపారు.

తేయాకు తోటలను ప్రభుత్వంవశపర్చుకోదు

రాజ్యసభలో మంత్రి శ్రీ మిశ్రా ప్రకటన

న్యూఢిల్లీ, మే 16 : తేయాకు తోటలను ప్రస్తుతం స్వాధీనం చేసుకునే సంకల్పమేదీ ప్రభుత్వానికి లేదని, విదేశీ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నిన్న రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో డా: హాయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అంతకుముందు డా: జడ్. ఎ. అహ్మద్ అడిగిన ప్రధాన ప్రశ్నకు సమాధానంచెబుతూ తేయాకు, జనపనార ఎగుమతి వాణిజ్యాన్ని జాతీయం చేసే ఆలోచన కూడా ప్రభుత్వానికి లేదని కూడా శ్రీ మిశ్రా చెప్పారు.

కొంతకాలం తరువాత జనపనార కార్పొరేషన్ నార ఎగుమతి వ్యాపారాన్ని కైవసం చేసుకోవచ్చు అని కూడా శ్రీ మిశ్రా తెలియజేశారు.

జోయ మంత్రి ప్రొఫెసర్ డి. పి. చట్టోపాధ్యాయ అంతరుముందు మాట్లాడుతూ 11 కోట్ల నిరోధ్ సాధనాలు ఉత్పత్తి చేయటానికి చాలినంత ఉత్పాదన శక్తి ఇప్పుడు వుండగా, 1972—73 లో నిటి గిరాకీ 21 కోట్ల సాధనాలకు పెరుగవచ్చునన్నారు.

తిరువేంద్రం ఫ్యాక్టరీ 1969—70 లో 527 లక్షల 50 వేల నిరోధ్ సాధనాలు ఉత్పత్తి చేసిఉండగా, 1971—72 లో యీ ఉత్పత్తిని 976 లక్షల 60 వేలకు హెచ్చించిందని, పిలిరి జట్వాడా నూడా యీ సంవత్సరం ఫిబ్రవరి వరకు 82 లక్షల 40 వేలుంచి 144 లక్షల 50 వేలకు పెరిగిందని ఆయన చెప్పారు. మే 1 న ఫ్యాక్టరీలో అమ్ముడు పోకుండా వున్న నిలవ 84 లక్షల 20 వేల సాధనాలు అన్నారు.

—:o:—

'నిరోధ్' ఉత్పత్తికి అదనపుస్థోమతు: భారతప్రభుత్వం ఆలోచన

లోక్‌సభలో ఆరోగ్యశాఖ మంత్రి వెల్లడి

ఈసంవత్సరం గిరాకీ రెట్టింపు కాగల సూచన

న్యూఢిల్లీ, మే 15 : నిరోధ్ ఉత్పత్తికి దేశంలో అదనపు ఉత్పాదన స్థోమతు కల్పించడాన్ని గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఏడాదికు గిరాకీ ఈ సంవత్సరం రెట్టింపు అవుతుందని భావించబడుతున్నది.

ఆరోగ్య, కుటుంబ నియంత్రణ శాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, నిన్న లోక్‌సభలో శ్రీ హాయలాల్ దని తదితరుల ప్రశ్నలకు సమాధానం యిస్తూ ఈ సంగతి చెప్పారు. తిరువేంద్రంలోని హిందూస్థాన్ లేటెక్స్ ఫ్యాక్టరీలో యీ హామీ అమ్ముడు పోకుండావున్న నిలవలు, ఒక నెల అమ్మకాల కంటే గూడా తక్కువేనని మంత్రి తెలియజేశారు.

—:o:—

రష్యాతో ఆయుధాల కొనుగోలు

పార్లమెంటు సభ్యుని ఆరోపణ

న్యూఢిల్లీ, మే 16 : భారత దేశ వ్యవహారాలలో రష్యా దుర్వ్యవహారాలు జోక్యం చేసుకుంటున్న సంఘటనలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి పార్లమెంటు స్వతంత్ర పార్టీసభ్యుడు శ్రీ పి. కె. దేవ్ తెచ్చారు.

కలకత్తా, కేరళలలో కొన్ని పత్రికలపై పలుకుబడిని ఉపయోగించడానికి వారు ప్రయత్నిస్తున్నారని ఆ దుర్వ్యవహారాలు ప్రతినిధుల పేర్లు పేర్కొంటూ విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగుకు ఆయన లేఖ వ్రాశారు.

కలకత్తాలో అపరిష్కృతంగా కొన్ని క్రిమినల్ కేసులుగల రాజకీయ కార్యకర్త రష్యన్ లకు పార సంబంధాల కార్యక్రమం చూసి వెళ్ళు [illegible] నారు.

లేఖలు :

బస్తీలలోని ఆస్తిగల వారిపట్ల పక్షపాతం ఎందుకు?

ఆర్యా !

గత 2వ తేదీ జారీ చేసిన వ్యవసాయ భూముల అన్యాక్రాంతము నిషేధమునకు సంబంధించిన ఆర్డినెన్స్ వివిధ వర్గాల జనాలలో వివిధ రకాల వూహలకు కారణమైనదని అర్థమవుతున్నది. ఆర్డినెన్స్ పది ఎకరముల మాగాణి లేక 25 ఎకరముల మెట్టకు మించిన భూములకు వర్తించే విధంగా జారీ చేశారు. దాదాపు లేవు ప్రవేశపెట్టబోయే చట్టము కూడా ఇదేమాదిరిగా ఉంటుందేమోనన్నట్లుగా ధ్వనిస్తుంది. ఈ ఆర్డినెన్స్‌లో కుటుంబం ప్రాతిపదికగా తీసుకున్నారు. కుటుంబం అనగా నిర్వచనం చెప్పబడినది. ఉదాహరణకు ఒక కుటుంబంలో 120 ఎకరాల ఆస్తి కల్గి ఉండే తండ్రి, అయిదుగురు కుమారులు, అందులో ఇద్దరు మేజరు కుమారులు, మగ్గురుమైనరు కుమారులు ఉంటే, ఇద్దరు మేజరు కుమారులు మాత్రమే చెరి 20 ఎకరాలు తీసుకొనవచ్చు. తండ్రి, మైనరు కుమారులు, తల్లి వీరందరికీ కలిపి మిగతా 80 ఎకరాలలో నీలింగుకు లోబడి 25 ఎకరములు మాత్రమే తీసుకొనవలెను. తల్లిదండ్రులు అయినందులకు తల్లిదండ్రులు, మైనర్లుగా ఉన్నందుకు మైనరు కుమారులు తీవ్ర మైన అసమానతకు గురి చేయబడినట్లున్నారు. ఈ రీత్యా ఈ ఆర్డినెన్స్‌గాని, ఈ ఆర్డినెన్స్ మేరకు రేపు చేయబోవు చట్టముకాని ధర్మ సమ్మతము కాదని. ఆర్డినెన్స్‌లోని మరొక విచిత్రమైన విషయము భర్తను కల్గి ఉన్న స్త్రీ ఆస్తి జాయింటు కుటుంబ ఆస్తిగా పరిగణింపబడి నీలింగు చట్టమునకు గురి అగును. కాని వితంతువుగా ఉన్న స్త్రీగాని లేదా భర్తకు విడాకులిచ్చిన స్త్రీగాని ఈ విధమైన పటువంటి పరిణామాలలోనికి రావేరేపు. ఈ విధంగా భార్య భర్తల ఆస్తి కలిపి లెక్కచేసినప్పుడు నీలింగునకు మించి ఉన్న ఎకరాల ఎవరి ఆస్తి అని తీసుకొనుట సమేదీ ఒక పెద్ద సమస్య. అంతేకాక భారత దేశంలో అన్ని రాజకీయ వర్గాలు, స్త్రీలు రాజకీయంగా, సాంఘికంగా వెనుకబడి ఉన్నారని ఒప్పుకుంటూ ఉండి కూడా ఈ విధముగా స్త్రీల ఆస్తిని జాయింటు కుటుంబపు ఆస్తులలో లెక్క చేయడము చాలా అసమంజసం. పైగా ఈనాటికిని హిందూ వారసత్వ చట్టరీత్యా కుమారునికి పుట్టుకతోనే జాయింటు కుటుంబపు ఆస్తిలో హక్కు ఏర్పడుతున్నది. కాని కుమార్తెకు ఆ విధమయినటువంటి సమాన హక్కు లేదు. తల్లిదండ్రులు వివాహ కాల మందు పసుపు కుంకుమ క్రింద చదివించిన భూములు కూడా ఈ వాడు ఈ ఆర్డినెన్స్ రీత్యా యిచ్చేందుకు అవకాశము లేదు. ఇది మహిళలకు జరుగుతున్నటువంటి క్రమయిన అన్యాయము. పది ఎకరాల మాగాణి, 20 ఎకరాల మెట్ట అన్నారే కాని హైదరాబాద్ నగరం చుట్టూ ద్రాక్ష తోటలు మాగాణికి కానీ దెట్లు చేస్తే చేసేవి. అదే మాదిరిగా అనేక తోట్లు నిమ్మ, వారెంజ, బత్తాయి తోటలు అను కూడ మెట్టగా పరిగణించి 25 ఎకరాల నిర్వచనములోనికి తీసుకురావటం ఈ తోట యజమానులు అయినటువంటి పట్టణవాసుల దైపుణ్యానికి నిదర్శనము. ఈ తోటల వ్యవహారము బస్తీ బాబుల స్వార్థానికి ఒక ప్రత్యేకమైన నిదర్శనము.

భాగ్యనగరంలోని పట్ట ఆస్తి కొని స్వాధీన రశీదు వ్రాయించుకొని కొంత ప్రధాన మును పెట్టించి మెరక పల్లాలు సరి చేసుకుని సాగు చేసుకొంటున్న నిరుపేద రైతు ఈ రోజు విక్రయము చేసుకొనేందుకు వీలులేకపోతే ఎలాగ ?

ఆస్తిని కలిగియుండి మద్రాసులో, హైద్రాబాదులో సినిమాలు తీస్తున్నామని, ఇంకా అనేక రకాలుగా గ్రామాలలో నిరుపేద వర్గ అప్పులు తీసికొని, ప్రాంతరోట్లు వ్రాసి యిచ్చినవారిపై యీ రోజున దావా చేసి, బప్తు తెచ్చి, వేలువేసే హక్కు లేకపోతే అప్పులిచ్చినవారు యీరోజున ఏమి చేయాలి?

పాస్టైటీ ప్రెసిడెంటులుగా మండి లక్షలకు లక్షలు దుర్వినియోగం చేసినవారి దగ్గరనుండి వసూలు ఎలా చేసేటట్లు ? లాండ్‌మార్ట్‌గేజి బ్యాంకులలో ట్రాక్టర్లకు, భూములు మెరకవల్లాలు తీసుకొనేటందుకు ఇచ్చిన అప్పులవసూలు ఎలాగ? అన్నిటికీ మించిన విచిత్రమేమిటంటే తరతరాలుగా ఆస్తిపరులుగా నుండి వారసత్వరీత్యా వందలఎకరాల భూములు కలిగియున్నటువంటి వారు గతపదిసంవత్సరాలుగా ఈచర్యను పసిగట్టి అన్యాక్రాంతము చేసి బస్తీలలో ఫ్యాక్టరీలలో చక్రపట్టీలలో పెట్టుబడులు పెట్టుకొని, సర్దుబాటు చేసుకొన్నారు. ఈ చట్టము వల్ల యిబ్బందిపడుతున్నవారిలో ఎక్కువ భాగము శ్రమజీవులయి వుండి, సన్నని భుక్కులు కాలుండా, యీ తరగులోనే ఒకవేళ నుండి పరలోకమైనట్లు వల్ల వెళ్ళి సాగుకు లాయికీ లేనటువంటి భూములను సాగుచేసినటువంటి అభ్యుదయశీలమైన, నిజమైన శ్రమజీవులయి నటువంటి రైతులే దీనివలన నష్టపడుతున్నారు. వారిలో ఎక్కువ భాగము అప్పు తెచ్చి భూములు కొన్నవారే.

స్వతంత్రము వచ్చిన వాటినుండి రాజకీయ మంత్రులుగా, దళారులుగా బ్రోకర్లుగా బస్తీలలో సినిమా హాలులు, హోటల్లు కొనుగోలు చేసుకొన్నటువంటి వారిపై ఏ విధమయినటువంటి నీలింగు చట్టమూ లేదు.

చక్రభ్రమణంలాగ లాభాలు సంపాదించే బస్తీ ఆస్తులపైన నీలింగు విషయాని కొస్తే మూడు లక్షల నాలుగు లక్షలు మించగా నష్టపరిహారమని పలుకులు వినవస్తున్నాయి. అన్ని రకాల ప్రకృతి వైపరీత్యాలకు ఆలవాలమయి ఎంతో క్షీణిస్తేగాని పనికుచ కొద్దో, గొప్పో నికరాదాయాలు ఉండి లేని వట్లుగా యున్న వ్యవసాయ భూముల నిషేధయా నిక్కస్తే కొద్దివేలయినా ఖరీదుచేయని పది ఎకరాల మాగాణి లేక 25 ఎకరాల మెట్టని నిర్ణయాలు కొస్తుంది. ఇంతటి విచక్షణ ఎందుకు చూపెట్టుతున్నారంటే కారణాలు లేవు. పైగా బస్తీ ఆస్తులలో నష్ట పరిహారముల గూర్చి వివరాలు చాలా పెద్దగా వినవస్తున్నాయి, కాబట్టి అన్ని విషయాలలోను ప్రభుత్వములు బస్తీ ఆస్తిపరుల ఎడల పక్షపాత ధోరణిని స్పష్టపరుగా ప్రదర్శిస్తున్నవి.

బస్తీలలో వున్న డాక్టర్లు, లాయర్లు, వ్యాపారస్తులు, పారిశ్రామికులు మొదలగు వారి ఆస్తులు అన్యాక్రాంతములు చేయకుండా యుండేందుకు ఆర్డినెన్సులు జారీచేయకుండా వ్యవసాయ భూములు అన్యాక్రాంతము నిషేధము ఆర్డినెన్సు జారీచేయడం గుమ్మడికాయలు పోయేదారిని వడలి, ఆవాలు పోయే బెజ్జాలకు మూతికలు వేసినట్లుగా పైగా బస్తీలలో ఆస్తుల కలవారిని తొందరగా సర్దుబాటు చేసుకొమ్మని హెచ్చరిక చేసినట్లుగా యున్నది. బస్తీ ఆస్తుల విషయ నీలింగు వున్న మందుగా పల్లెల ఆస్తులపై నీలింగ

సంజీవయ్య మృతికి రాష్ట్రవ్యాప్తంగా సంతాపం

విజయవాడ, మే 16: అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అకాల మరణానికి సంతాపం వ్యక్తపరుస్తూ పలు చోట్ల సభలు జరిపి తీర్మానాలు చేశారు. శ్రీసంజీవయ్య కుటుంబ సభ్యులకు పలువురు ప్రముఖులు తమ సానుభూతిని వ్యక్తపరచారు.

శ్రీ సంజీవయ్య అకాల మరణం దేశానికి తీరని లోటు అని ఆంధ్రప్రదేశ్ సంచార జాతుల సంఘం ఉపాధ్యక్షులు శ్రీ చక్రాల తిరుపతి రాజు తమ సంతాపాన్ని వ్యక్తపరుస్తూ పేర్కొన్నారు. శ్రీ సంజీవయ్య నిస్వార్థ ప్రజా సేవకుడని జోహార్లు అర్పించారు. వారి కుటుంబం వారికి తమ సానుభూతిని తెలియ జేశారు.

చాగల్లు

ఎత్తిపగోదావరి జిల్లా చాగల్లులో సి. వి. ఎస్ సుగర్స్ ఆవరణలో ఫ్యాక్టరీ సిబ్బంది సమావేశమై శ్రీ దామోదరం సంజీవయ్య అకాల మరణానికి వివరం వెలిబుచ్చుతూ తీర్మానం చేశారు. శ్రీ సంజీవయ్య కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.

దేశోద్ధారక స్మారక సేవాసంఘం

గుంటూరు కంకరగుంటలోని దేశోద్ధారక స్మారక సేవాసంఘం వారు యుటిఎల శ్రీ బి. రామదాసు అధ్యక్షతన సమావేశమై నారు. అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య మృతికి సంతాపం వ్యక్తపరచారు. సభ్యులు రెండు నిమిషాల మౌనం పాటించారు. శ్రీ ఎం. జ్ఞానయ్య వందన సమర్పణ చేశారు.

వీరవల్లి

శ్రీ సంజీవయ్య అకాల మరణానికి సంతాపం వ్యక్తపరుస్తూ కృష్ణా జిల్లా వీరవల్లి యువ జన సంఘం వారు తీర్మానం చేశారు. సంతాప సభ జరిపారు.

సభకు శ్రీ కె. సీతారామస్వామి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు బి. కె. డేవిడ్, జి. రాయప్ప, వి. మాదవరావు, ఎస్. పంతోపం, బి ధాములు ప్రసంగించారు. శ్రీ డి. బాల సుందర్ వందన సమర్పణ చేశారు.

కమిటీగ్రామ ఇందిరా యువజన కాంగ్రెసు సంఘంవారు శ్రీ డి. సంజీవయ్య మృతికి సంతాపం వ్యక్తపరుస్తూ తీర్మానించారు.

శ్రీ సంజీవయ్య అకాల మరణానికి విజయవాడ సౌత్ లిమిట్ పార్టీ కార్యదర్శి డా. దారపు లక్ష్మణరావు తమ సంతాపం వ్యక్తపరచారు.

శ్రీ సంజీవయ్య మృతి దళిత వర్గాలకు, పేదలకు తీరని లోటు అని శ్రీకాకుళం జిల్లా షెడ్యూల్డ్ కులాల తెగల వెనుకబడిన బలహీనవర్గాల అభ్యున్నతి సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. రవజనాథ పేర్కొన్నారు. తమ సంతాపం వ్యక్తపరచారు.

కోడుమూరు

కర్నూలు జిల్లా కోడుమూరులో శ్రీ దామోదరం సంజీవయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తపరుస్తూ కాంగ్రెసు కార్యకర్తలు జరిపిన సభ జరిపారు.

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం విజయవాడ కార్యవర్గం వారు శ్రీ జె. సత్యనారాయణ అధ్యక్షతన సమావేశమై శ్రీ డి. సంజీవయ్య మృతిపట్ల సంతాపం వ్యక్తపరచారు.

జాతీయ ఉపాధ్యాయ సంఘం విజయవాడ వారు శ్రీ సంజీవయ్య మృతి పట్ల విచారం వ్యక్తపరుస్తున్నారు.

దేశం ఒక అమూల్యమైన రత్నాన్ని కోల్పోయిందని విజయవాడ సిటీ కాంగ్రెసు సంఘం కార్యదర్శి శ్రీ కె. మల్లికార్జునం తమ విచారం వ్యక్తపరుస్తున్నారు. శ్రీ సంజీవయ్య సేవలను ప్రస్తుతిస్తూ జోహార్లు అర్పించారు.

కంచికచర్ల

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య అకాల మరణానికి సంతాపం వ్యక్తపరుస్తూ కంచికచర్ల బ్లాకు కాంగ్రెసు కార్యాలయంలో శ్రీ మేనా నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీర్మానించారు.

కంకిపాడు బ్లాక్ యువజనకాంగ్రెసు

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య మృతి పట్ల కృష్ణా జిల్లా కంకిపాడు బ్లాక్ యువజనకాంగ్రెసు అధ్యక్షులు తమ సంతాపం వ్యక్తపరచారు.

కంకిపాడు గ్రామ కాంగ్రెసు వారు శ్రీ యర్రపోతు పాపారావు అధ్యక్షతన సమావేశమై శ్రీ సంజీవయ్య అకాల మరణానికి సంతాపం వ్యక్తపరచారు.

కృష్ణాజిల్లా కపిలేశ్వరపురం హరిజన కాంగ్రెసు వారి ఆధ్వర్యాన శ్రీ సంజీవయ్య మృతి పట్ల విచారం వ్యక్తపరచడానికి సంతాప సభ జరిగింది. శ్రీ దేవరకొండ యేసురత్నం అధ్యక్షత వహించారు. సభలో శ్రీ సంజీవయ్య గుణ విశేషాలను ప్రస్తుతించి జోహార్లు అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు.

మాజీవీడు బ్లాక్ కాంగ్రెసు వారు శ్రీ అక్కిచెర్ల అమ్మతరామయ్య అధ్యక్షతన సమావేశమై శ్రీ సంజీవయ్య మృతికి సంతాపం వ్యక్తపరచారు.

శ్రీ సంజీవయ్య మృతికి ఆంధ్రప్రదేశ్ వడ్డె కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ టి. వెంకటస్వామి తమ సంతాపాన్ని వ్యక్తపరచారు. శ్రీ సంజీవయ్య కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.

గుంటూరు

గుంటూరు పట్టణ కాంగ్రెసు యువజన కాంగ్రెసు వెనుకబడిన వర్గాల ఆధ్వర్యాన శ్రీ సంజీవయ్య మృతి పట్ల సంతాప సూచకంగా హర్తాల్ జరిగింది. జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో శ్రీ అప్పరు సుబ్బారెడ్డి సంతాప సభ జరిగింది. శ్రీ సంజీవయ్య గుణవిశేషాలను ప్రస్తుతిస్తూ పలువురు ప్రముఖులు జోహార్లు అర్పించారు.

స్వాతంత్ర్య సమరయోధుల గాడ సంతాపం

8.5.72 తేది ఉదయం 9 గంటలకు సర్దార్ శ్రీ మరుపిళ్ల చిట్టి కాంగ్రెసు కేంద్ర కార్యాలయంలో విజయవాడ పట్టణ స్వాతంత్ర్య సమర యోధుల అత్యవసర సమావేశము శిరిపురపు కోటేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగినది. సదరు సమావేశమునకు విజయవాడ పౌర ప్రముఖులు, కాంగ్రెసు కార్యకర్తలు, మునిసిపల్ కౌన్సిలర్లు హాజరైనారు.

అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్యగారి ఆకస్మిక మరణమునకు సభవారు తమ గాడ సంతాపమును తెలియజేస్తూ భగవంతుడు వారి ఆత్మకు శాంతిని కలుగజేయవలయునని కోరుతూ వారి గౌరవార్థము కార్యకర్తలందరు రేపు నిలబడి రెండు నిముషములు మౌనము పాటించిరి. శ్రీ సంజీవయ్యగారి త్యాగపూరితమైన జీవిత విశేషములను గురించి శ్రీ గుడివాడ వెంకటేశ్వర్లు, శిరిపురపు కోటేశ్వరరావు, మల్లెల శ్రీరామమూర్తి, నాంద్రాసి అప్పలస్వామి, మరుపిళ్ల అప్పలస్వామి ప్రభృతులు ప్రసంగించినారు.

తాడేపల్లిగూడెం

శ్రీ సంజీవయ్య మృతిపట్ల విచార సూచకంగా తాడేపల్లిగూడెం పట్టణంలో హర్తాల్ జరిపారు శ్రీ వేమూరి గోపాలకృష్ణారావు అధ్యక్షతన సంతాప సభ జరిగింది.

శ్రీ సంజీవయ్య మృతిపట్ల బందరు పట్టణ మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ గోవాడ నిరీక్షణరావు తమ విచారం వ్యక్తపరచారు.

చిత్తూరు

శ్రీ సంజీవయ్య అకాలమరణానికి సంతాపం వ్యక్తపరుస్తూ శ్రీ డి. ఆంజనేయులునాయుడు (శాసన సభ్యుడు) అధ్యక్షతన చిత్తూరులో సభ జరిగింది.

శ్రీయుతులు టి. ఘటికాచలపతిరాజు, పి. బాలకృష్ణ, శ్రీ ఎం. మునిస్వామి (శాసన సభ్యుడు) కె. సిద్దయ్యనాయుడు, ఎన్. కేశవులు, ఎ. మాణిక్యం, టి. సి. గోవిందరాజులునాయుడు డి. రుయపతి, టి. ఎస్. రంగన్, ఎస్. శ్రీహరి, బి. కృష్ణమూర్తిరావు, బాలకృష్ణారెడ్డి, కె. సభ, కె. సిద్దయ్యమూర్తి, బి. నరసింహం గుప్త, వి. అయ్యస్వామిరెడ్డి, బి. పట్టాభి గంగాధరం, నారాయణస్వామి ప్రభృతులు సభకు హాజరయ్యారు. శ్రీ సంజీవయ్య గుణ విశేషాలను ప్రస్తుతిస్తూ పలువురు ప్రసంగించి జోహార్లు అర్పించారు.

శ్రీ దామోదరం సంజీవయ్య మృతిపట్ల సంతాప సూచకంగా కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో హర్తాల్ జరిగింది.

శ్రీ చోడవరపు రామగోవిందం అధ్యక్షతన సంతాపసభ జరిగింది.

ఖమ్మం రోడ్డు

ఆగ్నేయ రైల్వే దళిత వర్గాల సమితి సంఘం యిటీఐల జబ్బపనంగ లోకో కాలనీలో సమావేశమై శ్రీ సంజీవయ్య మృతిపట్ల విచారం వ్యక్తపరుస్తూ తీర్మానించారు. రెండు నిముషాలు మౌనం పాటించారు.

శ్రీ సంజీవయ్య అకాలమరణానికి పార్వతీపురం పట్టణ పౌరసంఘంవారు తమ సంతాపాన్ని వ్యక్తపరచారు.

పశ్చిమ గోదావరిజిల్లా పెనుగొండ పట్టణ కాంగ్రెసు సంఘంవారు శ్రీ పిల్లి వెంకట సుబ్బయ్య అధ్యక్షతన సమావేశమై శ్రీ సంజీవయ్య మృతికి సంతాపం వెలిబుచ్చారు.

కృష్ణాజిల్లా వాణిజ్య మండలి

కృష్ణాజిల్లా వాణిజ్య మండలి సభ్యులు శ్రీ సంజీవయ్యమరణవార్త విని విస్తుపోయారు. ఆయన మరణంపట్ల తమ విచారం వ్యక్తపరచారు.

గిద్దలూరు తాలూకా నాగులవరం హరిజనులు శ్రీ సంజీవయ్య మృతిపట విచారం వ్యక్తపరచారు. శ్రీ సంజీవయ్య మృతిపట్ల విచారం వ్యక్తపరుస్తూ కృష్ణాజిల్లా బియ్యం ఆయిలు మిల్లులవారు తీర్మానం చేశారు.

తాడేపల్లిగూడెం పట్టణ వెనుకబడిన తరగతుల యువజన సంఘంవారు శ్రీ దామోదరం సంజీవయ్య మృతిపట్ల విచారం వ్యక్తపరుస్తూ తీర్మానించారు. సభకు శ్రీ వేమూరి గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

శ్రీ సంజీవయ్య మృతిపట్ల రాష్ట్ర షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘం అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ వి. కన్నయ్య సంతాపం వ్యక్తపరచారు.

ఏలేశ్వరం

తూర్పుగోదావరిజిల్లా ఏలేశ్వరంలో హరిజన సేవా సంఘం ఆధ్వర్యాన శ్రీ దామోదరం సంజీవయ్య అకాల మరణంపట్ల విచారం వ్యక్తపరచారు. సంతాప సభ జరిపారు. శ్రీ వరపుల జోగిరాజు అధ్యక్షత వహించారు. శ్రీ సంజీవయ్య మృతివల్ల తీరని వెలితి ఏర్పడిందన్నారు.

తుని పట్టణంలో తుని హరిజన బాలుర హాస్టల్ మేనేజర్ శ్రీ మేడిది నారాయణమూర్తి అధ్యక్షతన శ్రీ సంజీవయ్య మృతి పట్ల విచారం వ్యక్తపరచడానికి సమావేశం జరిగింది. ఆయన దేశానికి చేసిన సేవను ప్రస్తుతించి జోహార్లు అర్పించారు.

శ్రీకాకుళంలో సంతాపం

శ్రీకాకుళం, మే 16 : కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య మృతిపట్ల సంతాపం వ్యక్తపరుస్తూ శ్రీకాకుళం మార్కెట్ సంఘంవారు శ్రీ ఆంధవరపు తవిటయ్య అధ్యక్షతన సమావేశమై తీర్మానించారు. పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు కూడా తమ సంతాపాన్ని వ్యక్తపరచారు.

శ్రీ సంజీవయ్య కుటుంబం వారికి తమ సానుభూతిని వెల్లడించారు.

శ్రీకాకుళం పట్టణ ప్రజలు సెంట్రల్ క్వారంటు అధ్యక్షులు శ్రీ తమ్మినేని పిసారావు అధ్యక్షతన సమావేశమై తమ సంతాపాన్ని వ్యక్తపరచారు.

శ్రీ సంజీవయ్య సేవలను ప్రశంసిస్తూ శ్రీయుతులు టి. ఎస్. శాస్త్రి, టి. వి. శివరావు, జె. వి. సుబ్బారావు, ఎస్. అప్పయ్యతరావు, పి. గణపతిరావులు ప్రసంగించి జోహారులు అర్పించారు. శ్రీ సంజీవయ్య అకాల మరణం పట్ల సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానం చేశారు. ఆయన కుటుంబం వారికి సానుభూతిని తెలియ జేశారు. శ్రీ పి. ఎస్. ఆచార్య అధ్యక్షతన అర్హులిస్టుల సంఘంవారు సమావేశమై సంతాపం వ్యక్తపరచారు.

శ్రీ బెండలం పట్టాభిరామయ్య, శ్రీ బి. వి. కె. జగన్నాథరావులు శ్రీ సంజీవయ్య గుణవిశేషాలను ప్రస్తుతించి జోహార్లు అర్పించారు.

ఏలూరు పురపాలక సంఘం సమావేశం

ఏలూరు, మే 16 : కాంగ్రెసు అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఆకస్మిక మరణానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ఏలూరు పురపాలక సంఘ సమావేశములో తీర్మానించబడినది. శ్రీ తూతా సత్యనారాయణ అధ్యక్షత వహించారు. కౌన్సిల్ సభ్యులు శ్రీ ఎ. శ్రీరాములు మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య నాయకుడేగాక, కళాకారుడు, సాహితీపరుడు, నక్కటి రాజకీయ వేత్త అని కొనియాడారు. బలహీన వర్గాల శ్రేయస్సుకై వారి కృషి ప్రభుత్వం చేపట్టిన ప్రదుత్వాలు పూర్తిగా ఫలించకముందే వారు మరణించటం మిక్కిలి విచారకరమని వారు పేర్కొన్నారు. శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ తమ సంతాపాన్ని తెలియ జేస్తూ, రాజకీయాలకు అతీతంగా అందరిని వ్యక్తిగతంగా ప్రేమించే వ్యక్తి శ్రీ సంజీవయ్య అని, అట్టి పరమపదుడు, అజాతశత్రువు మరణం జాతి దురదృష్టమని అన్నారు. శ్రీ సంజీవయ్య సేవా నిరతికి జోహారులర్పిస్తూ శ్రీయుతులు శీర్ల బ్రహ్మయ్య, ఎస్. కె. వి. కృష్ణావతారం తదితరులు తమ సంతాపాన్ని తెలియ జేశారు. అనంతరం అయిదు నిమిషాలసేపు సమావేశం వాయిదా వేయబడింది.

విశాఖజిల్లా పరిషత్తు సంతాపం

విశాఖపట్టణం, మే 16 : విశాఖ జిల్లా పరిషత్తు సర్వసభ్య ప్రత్యేక సమావేశం శ్రీ రాజా సాగి సీతారామరాజు అధ్యక్షతను సమావేశమై శ్రీ దామోదరం సంజీవయ్య అకాల మరణమునకు సంతాపము తెలుపుతూ వారి త్యాగమునకు జోహార్లు అర్పిస్తూ సానుభూతి తీర్మానాన్ని ఆమోదించింది.

అధ్యక్షులు తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ సీతారామరాజు మాట్లాడుతూ, శ్రీ సంజీవయ్య సౌమ్యతను వివరించారు.

శ్రీ గంట్యాన సూర్యనారాయణ ఎం. ఎల్. ఏ. శ్రీ సంజీవయ్యగారు హరిజనులకే కాక వెనుకబడిన జాతులందరికి ఎంతో సేవ చేశారన్నారు. వారి మరణము ఆంధ్రదేశమునకే కాక యావద్భారతమునకు తీరని లోటు అన్నారు. డా. ఎం. ఆర్. డి.ఎన్. (ఎం.ఎల్.ఎ.) శ్రీ సంజీవయ్య గారితో పరిచయమును ప్రస్తావించి వారిని శ్లాఘించారు.

డా. శ్రీమతి బొడ్డు కళావతి.(ఎం.ఎల్.ఎ.) శ్రీ సంజీవయ్య ఆంధ్రదేశములో నిక్కచ్చుపుట్టి ఆర్యున్నత స్థానములను అలంకరించి ఆ స్థానములకు వన్నెతెచ్చి సేవచేశారన్నారు.

(స్వ. వి)

శ్రీ సంజీవయ్య మృతికి సంతాపం

విజయవాడ, మే 16: 8 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ఫైలర్ల సంఘం కార్యాలయంలో శ్రీ ఉప్పు వెంకట్రావుగారి అధ్యక్షతను అత్యవసర సమావేశము జరిగింది. శ్రీంది సంతాపతీర్మానం చేశారు.

మన ప్రియతమ నాయకుడు, కాంగ్రెసు అధ్యక్షుడు అయిన శ్రీ దామోదరం సంజీవయ్య గారి పాటాన్మరణము యావదాంధ్ర ప్రజానీకానికి తీరని లోటు గలుగజేసింది. వారి త్యాగశీలతను ఆంధ్ర రాష్ట్రమే గాక అఖండ భారత్ సువర్ణాక్షరాలతో లిఖించబడగలదని వారికి, వారి కుటుంబానికి గాడ సంతాపమును వెలిబుచ్చుచున్నాము.

విజయవాడ, మే 16: పత్రికలలో గౌరవశ్రీ దామోదరం సంజీవయ్య గారి పాటాన్మరణ వార్త చూచి సంతాప విషాద వదనాలతో నిండిన యూపత్ నుండి సదరు కాలనీ ప్రజలు దిగ్భ్రాంతి చెందినదయము 7గం.లకు అత్యవసర సమావేశము సదరు సంజీవయ్య కాలనీ ఆవరణములో సంతాప మహాసభ జరుపుతూ యీ సంతాపాన్ని వారి కుటుంబమునకు, ఏ. ఐ. సి. సి. కమిటీవారికిని వారి పాత్రుశ్రీకి తెలియ జేశారు.

శ్రీ డి. రంగారావు

శ్రీ సంజీవయ్య మృతి దేశానికే తీరని లోటు అని శాసన సభ్యులు శ్రీ డి. రంగారావు తమ సంతాపం వ్యక్తపరుస్తూ పేర్కొన్నారు.

పంచమూర్తి మహల్ నిర్మాణ సంఘం వారు కూడా సంతాపం వ్యక్తపరుస్తూ తీర్మానం చేశారు. శ్రీ సంజీవయ్య అకాల మరణం పట్ల కృష్ణాజిల్లా కైకలూరు గ్రామ పంచాయితీ వారు తమ సంతాపం వ్యక్తపరచారు.

విజయవాడ శర్వాణి సమాజ్ వారు శ్రీ దామోదరం సంజీవయ్య మృతి పట్ల విచారం వ్యక్తపరుస్తూ తీర్మానం చేశారు.

సీతానగరం పి. డబ్ల్యు. నర్సుపేట సేవా సంఘం సభ్యులు సమావేశమై శ్రీ సంజీవయ్య అకాల మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. కార్మిక ప్రతినిధులు శ్రీ సంజీవయ్య గుణ విశేషాలను ప్రస్తుతించారు. శ్రీ సంజీవయ్య మృతి పట్ల డా. ఎ. వెంకటేశ్వర్లు (సర్జన్) ఆదివారం సంతాపం వ్యక్తం చేశారు.

విజయవాడ బాప్టిస్టు నగర్‌లో క్రిస్టియన్ యూత్ ఫెడరేషన్ కమిటీ సంఘం వారి ఆధ్వర్యాన గురువు జాషువా స్మారక గ్రంథాలయ సంఘం సమావేశమై శ్రీ సంజీవయ్య అకాల మరణానికి సంతాపం వ్యక్తపరచారు. సంతాప సభకు మునిసిపల్ కమిషనర్ శ్రీ వెంకటస్వామి అధ్యక్షత వహించారు. సభవారు రెండు నిముషాలు మౌనం పాటించారు.

శ్రీ సంజీవయ్య మృతి పట్ల ఆంధ్ర ట్యుటోరియల్ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు తమ విచారం వ్యక్తపరచారు.

శ్రీ వెంకటనారాయణ సంతాపం

శ్రీ సంజీవయ్య మరణానికి సంతాపాన్ని తెలియజేస్తూ మాజీ శాసనసభ్యులు శ్రీ మాతే వెంకట నారాయణ, భూసంస్కరణల పంటి విప్లవాత్మక చర్యలు తీసుకొనబడుతున్నవి. ఈ తరుణంలో శ్రీ సంజీవయ్య మరణం ద్వారా వారి నాయకత్వం కోల్పోవడం కాంగ్రెసు సంస్థ దురదృష్టమని విచారాన్ని వ్యక్తపరచారు.

శ్రీ ఆరేటి కోటయ్య

శ్రీ దామోదరం సంజీవయ్య అకాల మరణానికి సంతాపాతం పాడు నియోజకవర్గం శాసన సభ్యుడు శ్రీ ఆరేటి కోటయ్య విచారం వ్యక్తపరచారు. శ్రీ సంజీవయ్య కుటుంబం వారికి తమ సానుభూతిని వ్యక్తపరచారు.

కృష్ణాజిల్లా తెలుగు రచయితల మహాసభల కార్యదర్శి శ్రీ కె. వీరభద్రశాస్త్రి తమ విచారం వ్యక్తపరచారు. శ్రీ సంజీవయ్య తెలుగు సాహిత్య లోకానికి ఒక మణిదీపిక వంటి వారన్నారు.

శ్రీ దామోదరం సంజీవయ్య అకాల మరణం యావద్భారతానికే తీరని లోటు అని తమ సంతాపం వ్యక్తంపరుస్తూ చినగంజాం నుండి శ్రీ బి. పి. ఆర్. విఠల్ తెలియజేస్తున్నారు.

దళిత వర్గాల ప్రతినిధి, నిరాడంబరుడు, అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య మృతి దేశానికి తీరని లోటు అని తమ సంతాపాన్ని వ్యక్తపరుస్తూ ధైర్యత సంఘాధ్యక్షుడు శ్రీ గోగినేని కనకయ్య తాడికొండ నుండి తెలియజేస్తున్నారు.

పట్టణాలలో స్థలాలు అమ్మి ఆడబ్బుతో ఇళ్లు కట్టించాలి

కేంద్ర మంత్రి గుజ్రాల్ సూచన

బెంగుళూరు, మే 16 : పట్టణప్రాంతాలలో నివ ఇళ్ళస్థలాలను సమానంగా చేసి, ఈ స్థలాలన్నిటిని పట్టణ ప్రాంతాలలో గృహ నిర్మాణ కార్యక్రమానికి వినియోగించాలని కేంద్రప్రభుత్వ వర్క్స్, గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ జె. కె. గుజ్రాల్ సూచించారు.

పట్టణ ప్రాంతాలలో గృహ నిర్మాణానికి రాలనిచిన డబ్బులో ఏ కొద్దిగానో మాత్రం ప్రభుత్వం భవ్యగలదని పట్టణాలలోని స్థలాలను వెంటనే స్వాధీనం చేసుకుని కవులు పట్టణాలకు అమ్మి వేయవలసి ఆయన అన్నారు.

ఇక్కడ నిన్న పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, 10 ఏళ్ళలో పట్టణ జనాభా రెట్టింపు రాగలదని అంచనా, పట్టణాలు నగరాలు జనంలో క్రిక్కిరిసిపోకుండా ముందునుంచే లేఔట్ జాగ్రత్త పథకం తీసుకోవాలని శ్రీ గుజ్రాల్ హెచ్చరించారు.

ప్రధాన నగరాలపై ఆధారపడే శివారు పట్టణాల నిర్మాణం, పట్టణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధిని సక్రమంగా ఒక పద్ధతిలో నడిపించడం ఇవన్నీ ముందే జరగాలన్నారు. పల్లెప్రాంతాలలోనూ పట్టణ ప్రాంతాలలోనూ ఇప్పుడు 8 కోట్ల ఇళ్ళు—అంటే 30 నుంచి 40 కోట్ల జనాభాకు రావలసిన—కొరతగా ఉన్నదని ఆయన చెప్పారు. ఇందులో పట్టణ ప్రాంతాలలో 8 నుంచి 10 కోట్ల జనాభాకు 2 కోట్ల ఇళ్ళు కొరతగా ఉన్నవన్నారు.

ఇది చాలా బ్రహ్మాండమైన సమస్య. పెద్ద ఎత్తున ఈ సమస్యా పరిష్కార కృషి జరగాలని హెచ్చరించారు.

ప్రెస్, బ్రిటన్‌లో లాగా ప్రభుత్వాలు ప్రజాసంస్థలు పెద్దఎత్తున ఇందుకు పూనుకోవాలన్నారు. ఢిల్లీ సమావేశాలో రాష్ట్ర ప్రభుత్వాలు గృహనిర్మాణానికి ఉపకర్త నిధులు వెంటనే కావాలని సూచించారు. కేరళ ప్రభుత్వం ఆలు నెలల్లో 1 లక్ష గృహాల నిర్మాణాలని సంకల్పించింది. గృహనిర్మాణ సమస్యా పరిష్కారంలో, దేనికంటేటిలోకి ఎక్కువగా నుండుటకు పనిచేసిన కేరళ ప్రభుత్వాన్ని అయన అభినందించారు.

1973 నాటికి గ్రామీణ ప్రజలకు ఇళ్ళ స్థలాలు సమకూర్చాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ఐదు లక్షల ఇళ్ళస్థలాలివ్వడానికి మైసూరు ప్రభుత్వం సంకల్పించింది. భూమిని సేకరించి అభివృద్ధి చేయటానికి అయ్యే ఖర్చు మీటికి నూరు పైళ్ళు సబ్సిడీగా ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతోంది.

పట్టణాలలో పేదలకు ఇళ్ళు నిర్మించి, పట్టణాలలో నివసించే ప్రజలకు వారి వారి పని స్థలాలకు దూరంగా తరలించవలసి, నీరు, విద్యుచ్ఛక్తి, రైలు సౌకర్యాలు సమకూర్చి మరికి వాడలను అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. మరికి వాడల అభివృద్ధికి కేంద్రం బెంగుళూరుకు 1.5 కోట్లు ఇచ్చిందని తెలుపుతూ, బెంగుళూరు మురికి వాడలు లేని నగరం కావాలని నా ఉద్దేశ్యం, బెంగుళూరును అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయడానికి శాసనసభ్యుల సమావేశంలో చర్చించి ప్రతిపాదించనున్నట్లు తెలిసి సంతోషిస్తున్నానని శ్రీ గుజ్రాల్ అన్నారు.

'విద్యా విధానంలో మార్పులు రాలేదు'

'ఉపాధ్యాయ' పత్రిక రజతోత్సవ సభలో వక్తల విమర్శ

విజయవాడ, మే 16 : "స్వాతంత్ర్యం వచ్చి 25 సంవత్సరాలైనా మన విద్యా విధానంలో పెద్ద మార్పులేమీ రాలేదు. గుమాస్తాలను తయారు చేసే కార్యాలయాగా వున్న బ్రిటిష్‌కాలంనాటి పాఠశాలలను కొంచెం మార్పు చేసేదిగా మాత్రం మన విద్యావిధానం వున్నది. విప్లవాత్మకమైన మార్పులు రావాలి అంటే దేశంలో విప్లవం రావాలి" అని శ్రీశ్రీ నేటి ఉదయం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యాన జరిగిన ఉపాధ్యాయ పత్రిక రజతోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ పేర్కొన్నారు.

"మన దేశంలో వస్తున్న మార్పులు రాచపుండు పరాస్త్రీ వేసి తాత్కాలికంగా నొప్పిని తొలగించేవిగా మాత్రం వుంటున్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నా ఉద్దేశంలో కుళ్లిపోయింది. ఈ వ్యవస్థలో అనుకునేది ఒకటి చెప్పేది వేరొకటి, చేసేది మరొకటి కాగల అవకాశాలున్నాయి" అని కూడా శ్రీశ్రీ అన్నారు.

రజతోత్సవ సభకు ప్రారంభోత్సవం చేసిన శ్రీ బాలాంత్రపు రజనీ కాంతరావు "మనం విప్లవ యుగంలోనే వున్నాము. అందుకనే అనేక మార్పులు వస్తున్నాయి, గమ్యాన్ని చేరటంలో కష్టనష్టాలు తప్పవు" అన్నారు.

శ్రీ కె. వి. రమణారెడ్డి 25 సంవత్సరాలు నిరాఘాటంగా వచ్చిన ఉపాధ్యాయ పత్రికను అభినందించారు. ఉపాధ్యాయులు రాజకీయాలు పనులను గుర్తించాలని ఆయన ఆశించారు.

శ్రీ రెంటాల గోపాలకృష్ణ మాట్లాడుతూ, విద్యకు అంటూ ఎన్నో విధులు కేటాయింపబడుతూ వున్నా వానాకాలపు చదువులు దేశంలో ఇంకా పోలేదని స్కూళ్ళ దుస్థితి అధ్యాపకుల ఆర్థిక దుస్థితి ఒక్కటాగే వున్నాయి అని వివరం వ్యక్తంచేశారు.

శ్రీ వి. వి. నరసింహారావు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల పాత్ర సమాజంలో బహు కీలకమైంది. మట్టి బొమ్మలను పుత్తడి బరిమ్మలుగా మార్చవలసిన అధ్యాపకులు మార్పులు ఎవరో తేవాలని ఇతరులపై ఆ బాధ్యతను కెట్టి కూర్చొనరాదు. ఆత్మపరిశీలనతో స్వతంత్రాలోచనతో తగు మార్పులకై స్వయంగా పూనుకోవాలి" అన్నారు.

శ్రీ నండూరి రామమోహనరావు "సమాజాన్ని పీడిస్తున్న సమస్యలే ఉపాధ్యాయుని కూడా పీడిస్తున్నాయి. అర్థంలేని మార్పులతోను, ఆర్థిక దుస్థితితోను ఉపాధ్యాయులు సతమత మవుతున్నారు." అన్నారు.

ఆటు తర్వాత శ్రీ భూషణం రచించిన కొత్త సృష్టి, న్యాయం అనే రెండు గ్రంథాలను, క్రాంతిపూలు అనే సమకాలారావు రచనను శ్రీయుతులు కె. వి. రమణారెడ్డి, ఎన్. రావు మోహనరావులు ఆవిష్కరించారు. ఫెడరేషన్ వారు రచయితలను ఉచితరీతి సన్మానించారు.

5 వ తరగతి నుండి ఇంగ్లీషు బోధన

పాఠశాలలలో ఈ విద్యాసంవత్సరం నుండి : మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఉద్ఘాటన

(స్వకీయ విలేఖరి)

ఒంగోలు, మే 16 : ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పాఠశాలలలోను ఈ విద్యా సంవత్సరం నుండి మూడవ తరగతికి మారుగా అయిదవ తరగతినుండి ఇంగ్లీషు బోధిస్తారని విద్యా మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఇక్కడ పేర్కొన్నారు.

మంత్రి కుటుంబంకు సీతారామయ్య నాయుడు దంపతులు, శ్రీ ఎస్. రాజేంద్ర ప్రసాద్‌లు స్వాగతం చెప్పారు.

గత సంవత్సరం పదవ తరగతి ప్రశ్నాపత్రాలుగా తప్పుడు ప్రశ్నా పత్రాలుఅచ్చువేసి ప్రచారం చేశారని ప్రజలు మోసపోయారని ఈ సంవత్సరం అలాంటి పేపర్లు అచ్చు కాలేదని, ముమ్మందు అలాంటి దొంగ ప్రశ్నా పత్రాలు అచ్చువేసి అమ్మేవారిపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని మంత్రి చెప్పారు.

సెకండరీ విద్యకు సంబంధించిన సమస్యల చర్చించడానికి జోనల్ విద్యా సదస్సు విశాఖపట్నంలో 24 వ తేదీనుండి 26 వ తేదీ వరకు, కర్నూలులో 29నుండి 31 వరకు, హైదరాబాద్‌లో జూన్ మొదటి వారంలో జరుగుతుందని మంత్రి చెప్పారు.

జిల్లా విద్యాధికారులు, పరిషత్ అధ్యక్షులు, ఎన్నిక చేసిన ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయురాండ్రు, ఎన్నికచేసిన సమితి అధ్యక్షులు సమావేశంలో పాల్గొంటారు. సర్కారు జిల్లాలకు విశాఖ పట్నంలోను రాయలసీమ జిల్లాలకు కర్నూలులోను, తెలంగాణాకు హైదరాబాద్‌లోను ఈ సమావేశాలు జరుగుతాయి.

పదవ తరగతి పబ్లిక్ పరీక్ష రద్దుచేసే సమస్యలేదని మంత్రి చెప్పారు. జిల్లా పరిషత్ ప్రధ

రేపటినుండి

ఈదిగువ కేంద్రములలో ప్రారంభం!

విజయవాడ ... జైహింద్ టాకీస్
విజయవాడ ... మారుతీ సినిమా
గుంటూరు ... హరిహర మహల్
గుంటూరు ... రాధాకృష్ణా టాకీస్
విశాఖపట్నం ...రామకృష్ణ పిక్చర్ ప్యాలెస్
విశాఖపట్నం ... పూర్ణా థియేటర్
నెల్లూరు ... వినాయక్ సినిమా
నెల్లూరు ... విజయలక్ష్మి టాకీస్
రాజమండ్రి ... విజయ టాకీస్
రాజమండ్రి ... స్వామి టాకీస్
కాకినాడ ... సత్యగౌరి టాకీస్
కాకినాడ ... మెజిస్టిక్ సినిమా
తెనాలి ... రాజ్యం పిక్చర్ ప్యాలెస్
ఏలూరు ... విశ్వశాంతి థియేటర్
భీమవరం ... గోవర్ధన పిక్చర్ ప్యాలెస్
మచిలీపట్నం ... దుర్గా మహల్
గుడివాడ ... గంగామహల్
విజయనగరం ... అలంకార్ థియేటర్
శ్రీకాకుళం ... ఆంజనేయ టాకీస్
అమలాపురం ... కమలేశ్వర టాకీస్
తణుకు ... రాయల్ టాకీస్
తాడేపల్లిగూడెం... విజయలక్ష్మి టాకీస్
ఒంగోలు ... శ్యాం ప్రసాద్ టాకీస్
చీరాల ... నాజ్ థియేటర్
అనకాపల్లి ... రమణ పిక్చర్ ప్యాలెస్
పాలకొల్లు ... లీలామహల్
పార్వతీపురం ... నవరత్న టాకీస్
హైదరాబాద్ ... దీపక్ మహల్
హైదరాబాద్ ... కమల్ టాకీస్
సికింద్రాబాద్ ... ప్యారడైజ్ టాకీస్
వరంగల్ ... రామా టాకీస్
వరంగల్ ... అలంకార్ టాకీస్
విజాయాబాద్ ... పిక్చర్ ప్యాలెస్
మహబూబ్ నగర్... రాధాకృష్ణా టాకీస్
ఖమ్మం ... అంబే పిక్చర్ ప్యాలెస్
కర్నూలు ... సాయిబాబా టాకీస్
కడప ... అప్సర థియేటర్
అనంతపూర్ ... వెంకటేశ్వర టాకీస్
అనంతపూర్ ... నీలం థియేటర్
తిరుపతి ... మహావీర్ టాకీస్
చిత్తూరు ... శ్రీనివాస మహల్
గుంటకల్ ... వెంకటేశ్వర టాకీసు
గుంటకల్ ... గీతా థియేటర్
ఆదోని ... ద్వారక టాకీసు
జమ్మలమడుగు ... తాజమహల్ పిక్చర్ ప్యాలెస్
బళ్ళారి ... మోతి థియేటర్
మదనపల్లె ... వసంతరత్న టాకీస్

పూర్ణిమ పిక్చర్స్
శ్రీకృష్ణాంజనేయ యుద్ధం
దర్శకత్వం: పి.యస్.రావు B.A.(Hons) నిర్మాత: డి.యస్.రాజు

ఆంధ్ర: తారకరామ-సీడెడ్: జయలక్ష్మి-నైజాం: ఉషా
మైసూరు: నవయుగ పిక్చర్ సర్క్యూట్

యుద్ధ విరమణ అతిక్రమణలపై పాక్ ఫిర్యాదులేగాని భారత్ ఫిర్యాదులులేవు : సమితి ప్రధాన కార్యదర్శి వెల్లడి

ఐక్యరాజ్యసమితి, మే 16: భారత—పాకిస్తాన్‌ల యుద్ధానికి సంబంధించి, భద్రతా మండలి తీర్మానం ఎలా అమలు జరుగుతున్నదీ తెలుపుతూ, సమితి ప్రధాన కార్యదర్శి డా. వాల్డ్‌హీం సమర్పించిన ప్రత్యేక నివేదికలో యుద్ధ విరమణ ఉల్లంఘనలను గురించి పాకిస్తాన్ ఫిర్యాదులు చేసిందని, స్థానిక భారత సైనికాధికారులనుండి అటువంటి ఫిర్యాదు లేమీ రాలేదని పేర్కొన్నారు.

అయితే, పాకిస్తాన్ సైన్యాలు యుద్ధవిరమణ అతిక్రమిస్తున్నట్లు, భారతప్రభుత్వాధికారులు బహిరంగంగా చేస్తున్న ప్రకటనలను తాము గమనించామని డా. వాల్డ్‌హీం ఈ నివేదికలో ఉదహరించారు.

ఉభయపక్షాలు కావాలనుకున్నట్లయితే యుద్ధవిరమణ ఉల్లంఘనలు జరుగకుండా కనిపెట్టి ఉండేందుకు సమితి పరిశీలకులు సిద్ధంగానే ఉన్నారని ఆయన సూచించారు.

ఇటీవల భారత పాకిస్తాన్‌ల ప్రత్యేకదూతల స్థాయి సమావేశము, అనంతరం నెలవడిన సంయుక్తప్రకటన సంగతి ప్రస్తావించి యుద్ధ విరమణను కట్టుదిట్టంగా అమలు జరుపగలిగితే ఉభయ దేశాల మధ్య చర్చలలో పురోగతి అది నిస్సందేహంగా తోడ్పడగలదని డా. వాల్డ్‌హీం అభిప్రాయపడ్డారు.

లీప్ లోయ సంఘటన గురించి పాకిస్తాన్ చేసిన ఫిర్యాదు, మే 9వ తేదీన భారత రక్షణ మంత్రి పార్లమెంటులో చేసిన ప్రకటన గురించి ప్రస్తావించి, 1971 డిసెంబరు నాడు కాశ్మీర్ లోని యుద్ధ విరమణరేఖ, ఇప్పటి యుద్ధ విరమణ రేఖ అన్ని చోట్ల ఒకరకంగా లేదని, కనుక యుద్ధ విరమణ రేఖ వెంబడి ఈ ప్రాంతాలు ఎక్కడ ఉన్నవో గుర్తుపట్టడం సాధ్యం కాకుండా ఉన్నదని ఆయన అన్నారు.

కనుక యుద్ధవిరమణ అతిక్రమణలపై వచ్చే ఫిర్యాదులను గురించి సాంతంగా సమాచారం సేకరించడం తమకు సాధ్యంగావడం లేదని అన్నారు.

సమితి ప్రధాన కార్యదర్శి ఇప్పుడు సమర్పించిన నివేదిక చాలామటుకు, కాశ్మీర్‌లోని సమితి పర్యవేక్షక బృందం నాయకుడు యుద్ధ విరమణ అతిక్రమణలపై పాకిస్తాన్ పంపిన ఫిర్యాదులను ఆధారం చేసుకొని పంపిన సమాచారాన్ని బట్టే తయారు చేయబడిందిని సమితి పరిశీలకులు అన్నారు.

పాకిస్తాన్ యుద్ధవిరమణ రేఖను అతిక్రమిస్తున్నట్లు భారత ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటనల ద్వారా బయటపెడుతున్నప్పటికీ, సమితి పర్యవేక్షక బృందానికి ఫిర్యాదులు చేయలేదని అన్నారు.

యుద్ధవిరమణ అతిక్రమణలను గురించి చర్చించేందుకు సైనికాధికార్ల సమావేశాలు జరగాలని భారతప్రభుత్వం సూచించగా, ఆ సమావేశాలు ఫలప్రదం కావాలంటే సమితి అధికార్ల ఆధ్వర్యాన జరగాలని పాకిస్తాన్ సూచించిందని, ఈ అభిప్రాయ భేదాలవల్ల లీప్‌సంఘటనపై ఎటువంటి సమావేశం జరగలేదని ఈ నివేదికలో డా. వాల్డ్‌హీం పేర్కొన్నారు.

—:o:—

పట్టణ ఆస్తులపై పరిమితుల బిల్లు

న్యూఢిల్లీ, మే 16 : పట్టణ ఆస్తుల పరిమితులకు సంబంధించిన శాసనాన్ని చేయడానికి రాష్ట్రాలు పార్లమెంటుకు అధికారం ఇచ్చిన వెంటనే ఒక బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వం తన వాగ్దానాన్ని అమలు చేయదలుచుకున్నదని నిర్మాణ, సరఫరాల శాఖ సహాయమంత్రి శ్రీ జి. కె. గుజ్రాల్ నిన్న లోకసభలో వ్రాతపూర్వకమైన ఒక సమాధానం ఇస్తూ చెప్పారు.

భారత్‌కు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లోని వామ దక్షిణపక్షాల తీవ్రవాదుల మిలాఖత్

ఉభయ దేశాల సత్సంబంధాలపై దెబ్బతీసే ప్రయత్నాలు

ఢాకా, మే 16 : భారత్—బంగ్లాదేశ్‌ల మధ్యగల సత్సంబంధాలను దెబ్బతీయగల సమస్యలపై అందోళన జరిపే విషయంలో బంగ్లాదేశ్‌లోని తీవ్రవామపక్షాలకు చెందిన వారు, దక్షిణ పక్షాలకూ, స్వార్థ శక్తులకూ గలిసి తీవ్రవాదులూ చేతులుకలిపారని వార్తలు అందుతున్నాయి.

బంగ్లాదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న అభ్యుదయ ఆర్థిక విధానాలవల్ల తమ స్వార్థానికి దెబ్బతగులుటంలో దక్షిణ పక్షాలవారూ, స్వార్థ శక్తుల ప్రతినిధులూ ప్రభుత్వంపై కినుక వహిస్తున్నారు. ఇక విమోచన పోరాటం కాలంలో ఏకాకులై దూరంగా ఉన్న వామపక్ష తీవ్రవాదులు పలుకుబడిని తిరిగి సంపాదించుకునే నిమిత్తమై సమస్యల కొరకు వెతుకుతున్నారు. ఈ రెండు పరస్పర విరుద్ధ వర్గాలవారూ యిప్పుడు భారత్‌కు వ్యతిరేకంగా చేతులు కలిపారు.

భారత్—బంగ్లాదేశ్‌ల మధ్య ప్రస్తుతం ఉన్న సత్సంబంధాలను చెడగొట్టటానికి ఇటీవల ఉభయ దేశాలమధ్య జరిగిన వాణిజ్యం, ఒడంబడికను వారు వినియోగిస్తున్నారు.

ఈ దోరణిని గమనించిన బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ ముజిబుర్ రహిమాన్ ఇటీవల జరిగిన అనేక బహిరంగ సభలలో ఈ శక్తుల కార్యకలాపాల విషయంలో అప్రమత్తంగా ఉండవలసిందని ప్రజలను హెచ్చరించారు. కొన్ని విదేశీ స్వార్థ శక్తుల మద్దతుతో ఈ వర్గాలవారు భారత్—బంగ్లాదేశ్‌ల మధ్య చీలిక సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు.

వామ, దక్షిణ పక్షాలకు చెందిన తీవ్రవాదులు భారత్‌తో దొంగవ్యాపారం సాగుతున్నదని అదేపనిగా గొడవ చేయటానికి పూనుకుంటున్నారు. దొంగ వ్యాపారానికి ఏ ప్రభుత్వమూ మద్దతు యివ్వని మాట నిజమే అయినా అక్రమ వ్యాపారాలు సాగించే వారు అటూ యిటూ కూడ ఉంటారనే విషయాన్ని ఎవ్వరూ కాదనలేరు. ఏమైనా బంగ్లాదేశ్‌లో ఇస్లామాబాద్ పెత్తనం సాగుతున్న కాలంలో సైతం ఉభయ దేశాల మధ్య దొంగ వ్యాపారం సాగిన మాట నిజమేనని యిప్పుడు దీనిపై ఆందోళన చేస్తున్న వారికి సైతం తెలుసు.

నిజానికి, భారతదేశం బంగ్లాదేశ్‌తో తనకు గల సరిహద్దులపై యిప్పుడు 390 తనిఖీ చౌకీలను ఏర్పాటు చేయటమేకాక సరిహద్దుల వద్ద సదుపాయాలు కూడ ఏర్పాట్లు చేసింది.

బంగ్లాదేశ్ నుండి పశ్చిమబెంగాల్‌కు జరుగుతున్న చేపల రవాణాను గురించి భారత వ్యతిరేక శక్తులు అధికంగా విపర్యాత్మకమైన పద్ధతిలో ప్రచారం చేస్తున్నాయి.

భారత్—బంగ్లాదేశ్ వాణిజ్య ఒప్పందంలో రాష్ట్ర స్థాయిలో చేరవేరాలను అనుమతించే ఏర్పాటు ఉంది. అయితే చేపలను భారత్‌కు ఎగుమతి చేసే నిమిత్తం బంగ్లాదేశ్ ప్రభుత్వం ఒక ఏకీకృతమైన సంస్థను యింకా ఏర్పాటు చేయవలసి ఉంది. ప్రభుత్వ స్థాయిలో చేపల ఎగుమతి సాగించే విషయంలో తగు అధికారులతో సంప్రతించే నిమిత్తం కేంద్ర మత్స్య సంస్థ ప్రతినిధి బృందాన్ని ఒక దానిని బంగ్లాదేశ్‌కు పంపగలనని భారత ప్రభుత్వం ప్రతిపాదించినట్లు తెలుస్తున్నది. అయితే బంగ్లాదేశ్‌లో యిందుకు సంబంధించిన కేంద్ర సంస్థ ఏదీ లేనందున భారత ప్రతిపాదనకు బంగ్లాదేశ్‌నుండి అనుకూల సమాధానం ఏదీరాలేదు. కాని భారత దేశంలో చేపల వాణిజ్యాన్ని ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో, పరిశీలించే నిమిత్తం వారు తమ స్వంత ప్రతినిధి బృందాన్ని భారత్‌కు పంపించారు. అంతేకాక కలకత్తా మార్కెట్‌కు చేపలు పంపే విషయంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం వెయ్యి నుండికి లైసెన్సులు యిచ్చినట్లు, కూడా తెలుస్తున్నది.

బంగ్లాదేశ్‌లోని ఒక వర్గంవారు చేపలు ఎగుమతిని వ్యతిరేకిస్తున్నారు. పౌష్టిక ఆహారం లేక బంగ్లా ప్రజలు బాధపడుతున్నారనీ వారి ఆహారంలో తగినంత మాంసకృత్తులు అవసరమనీ, అవి చేపలలో లభించగలవనీ అందువల్ల చేపలను బయటికి ఎగుమతి చేయరాదనీ ఈ వర్గం వారు వాదిస్తున్నారు

బంగ్లాదేశ్ నుండి చేపలను దిగుమతి చేసుకోవాలనే ఆసక్తి భారత్‌కు లేదనీ, వాణిజ్యంలో సమతూక పరిస్థితి దెంకొనేటట్లు చేయటానికి చేపలను వాణిజ్య పట్టికలో చేర్చటం జరిగిందనీ, ఢాకాలో భారత హైకమీషనర్ ప్రతినిధి ఒకరు అన్నారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం కోరే పక్షంలో వాణిజ్య పట్టిక నుండి ఈ చేపల వాణిజ్యాన్ని తొలగించటానికి మాకు ఏలాంటి అభ్యంతరమూ లేదు. ఉభయదేశాల సంబంధాలనూ చెడగొట్టే పద్ధతిలో ఏదో మనసులో ఉంచుకొని వాదాలకు పూనుకోవడం మాకు యిష్టం లేదు అని ఆయన అన్నారు.

ఎన్ని విమర్శలు జరిగినా, భారతదేశం బంగ్లాదేశ్‌కు తాను వాగ్దానం చేసిన సహాయాన్ని అంతటినీ అందచేయగలదని ఆయన అన్నారు.

పంజాబ్, హర్యానాలలో వడగాడ్పులు

చండీఘర్, మే 16 : చండీఘర్ కేంద్ర పాలిత ప్రాంతంలోను, పంజాబ్ హర్యానా రాష్ట్రాలలో పెక్కుచోట్ల గత కొద్ది రోజులుగా వడగాడ్పులు వీస్తున్నాయి.

చండీఘర్‌లో మొన్న ఉష్ణోగ్రత 44.2 సెంటిగ్రేడ్ ఉంది. ఎండలు తీక్షణంగా ఉన్నాయి. దుమ్ములేస్తున్నది. చండీఘర్‌లో ఉష్ణోగ్రత ఎక్కువగానే ఉంది.

పట్టణ ఆస్తులపై పరిమితుల బిల్లు

న్యూఢిల్లీ, మే 16 : పట్టణ ఆస్తుల పరిమితులకు సంబంధించిన శాసనాన్ని చేయడానికి రాష్ట్రాలు పార్లమెంటుకు అధికారం ఇచ్చిన వెంటనే ఒక బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వం తన వాగ్దానాన్ని అమలు చేయదలుచుకున్నదని నిర్మాణ, సరఫరాల శాఖ సహాయమంత్రి శ్రీ జి. కె. గుజ్రాల్ నిన్న లోకసభలో వ్రాతపూర్వకమైన ఒక సమాధానం ఇస్తూ చెప్పారు.

ఈనాటి యువతీ యువకులను గిలిగింతలు పెట్టే చిత్రం!

దోరాహా
రాజశ్రీ లతాజీ శాస్త్రీయక కలర్

సంపూర్ణ ఆరోగ్యం పొందండి

శాస్త్రీయ పద్ధతిలో శస్త్రచికిత్స లేకుండా పూర్తి ఆరోగ్యాన్నిపొందుటకు సెక్సుస్పెషలిస్టు గుప్త రోగ నిపుణులు డా. యం. పి. దిండా గారు. 24 సంవత్సరాల అనుభవం) డా. రాయ్ (గవర్నమెంటు రిజిస్టర్డ్) వీరనము, నరముల బలహీనత చికిత్స ద్వారా నయం చేసుకుని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి. నరముల బలహీనతను మందుల ద్వారానే కాక ఎలక్ట్రిక్ చికిత్సవల్ల కూడా నయం చేయబడును.

సంప్రదించు వేళలు : ఉ. 8.00 నుండి 1.00 వరకు సా 4.00నుండి రా.9.30వరకు ఆంధ్రప్రదేశ్‌లో 1950 లో స్థాపితము.

రాయ్ మెడికల్ హాల్

బ్రాంచి ఆఫీసు : మొదటి అంతస్తు, గాంధినగరం, అలంకార్ టాకీస్ ఎదుట విజయవాడ-3. (ఫోన్: 74658)

హెడ్ ఆఫీసు : మొదటి అంతస్తు, సెయింట్ మేరీస్‌రోడ్, మనోహరటాకీస్‌వద్ద సికింద్రాబాద్ ఫోన్ : 72184

ఆకాశవాణి

గురువారం మే 18

హైదరాబాద్—ఎ
(405.4 మీటర్లు)

ఉ:—6.00 వందేమాతరం 6.04 మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 వాద్యసంగీతం 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పఠనం 7.45 లలితసంగీతం 8.20 విజయవాడ వారి

మ:—12.05 చిత్రసీమ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 వాద్యగోష్ఠి 1.30 ఎమ్. ఎల్. ప్రభుళ్ళ

సా:—5.30 వేణువు 6.30 గ్రామసీమలు 7.15 ఇల్లూవాకిలి 7.30 మీరుకోరినపాటలు 8.00 స్వాతంత్ర్య ఉద్యమము 8.15 లలిత సంగీతం 8.30 సమాజంలో వస్తున్న మార్పులు 8.45 జానపదగేయాలు 9.30 రసమంజరి 10.30 జనగణమన.

హైదరాబాద్—బి
(217.4 మీటర్లు)

ఉ:—6.30 వందేమాతరం 7.05 లలిత సంగీతం 7.35 ఫిల్మ్‌గానే 8.10 చిత్రసీమ 8.20 పాశ్చాత్య సంగీతం 9.00 ఎస్. ఎస్. బాలాముకుంద్

మ:—2.00 వేణువు 2.20 ఫిల్మ్‌గానె 2.30 శాస్త్రీయ సంగీత్ 2.50 సుగం సంగీత్

సా:—5.30 కర్ణాటక సంగీతం 5.45 చిత్రసీమ 6.40 ఫిల్మ్‌గానే 7.05 హిందూస్థానీ సంగీతం 7.20 భారత దర్శిని 7.50 ఈ వారం విశేషాలు 8.05 తోట రాష్ట్రము 8.25 వేణువు 8.45 హిందీలో వార్తలు 9.00 ఫిల్మ్‌గానే 10.30 జనగణమన.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ:—5.55 వందేమాతరం 6.04 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 ప్రబోధగేయాలు 7.15 సంగీతశిక్షణ 7.30 సంస్కృత పఠనం 7.45 సుబ్బన్నసంగీత్ 8.20 నాదస్వరం

మ:—11.45 చిత్రతరంగిణి 12.05 గోటువాద్యం 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పసిడిసంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 నాదస్వరం 2.10 చిత్రతరంగిణి

సా:—5.30 హైదరాబాద్ వారి 5.55 స్థానిక ప్రకటనలు 6.15 గ్రామలక్ష్మి 6.30 సవరన్ 6.45 చిత్రతరంగిణి 6.55 కబుర్లు 7.15 పంటసీమలు 7.45 రాజారామమోహనరాయ్ 8.15 పురవేదిక 9.15 లలితసంగీతం 9.30 రసమంజరి 10.30 జనగణమన.

మద్రాస్—ఎ
(416.7 మీటర్లు)

ఉ:—5.55 వందేమాతరం 6.35 సంగీతామృతం 7.00 తమిళమనం 7.25 సంగీత మంజరి 7.45 గాత్రం 9.04 చిత్రగానం

మ:—12.00 ప్రత్యేక కార్యక్రమాలు 12.04 జి. గౌరీశత్వం 12.50 పెళ్ళిపై 1.04 చిత్రగానం 1.30 కె. ఎస్. గోవిందరాజపిళ్ళై 2.10 వాద్యగోష్ఠి 2.30 ఎస్. సుగుణ

సా:—5.00 ప్రకటనలు 5.04 టి. ఎస్. నెంజులయ్యర్ 6.30 వాద్యసంగీతం 6.55 చిత్రగానం 8.04 జి. గౌరీశత్వం 8.30 కె. ఎస్. గోవిందరాజపిళ్ళై 9.15 డాక్యుమెంటరీ రూపకం 10.00 చిత్రగానం 11.04 జనగణమన.

గుర్తు ఉంచుకో తగిన తేది!

మీరు జీవితాల జీవితం తోడిన నాటి దినమును గుర్తు ఉంచుకోండి. ఇప్పుడు వారికి మీరు సేవలోపే సమయం వచ్చింది. మీరు యిప్పటికే

తమిళనాడు డిఫెన్స్ స్పెషల్ రాఫిల్ టిక్కెట్లు కొన్నారా?

లేకుంటే యిప్పుడు కొనండి

డ్రా తేది: 15-5-72

MAY-1972
15

ప్రకటన జారీచేసినవారు: డైరెక్టర్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ & పబ్లిక్ రిలేషన్స్, గవర్నమెంటు ఆఫ్ తమిళనాడు, మద్రాసు—9.

మే 19 విడుదల! ఉదయం ఆటతో
విజయవాడ: వోర్వశి 70MM A/C
గుంటూరు: నాజ్ అప్సర
గాజుమండ్రి: A/C జయశ్రీ



ముంతాజ్ జీవితేందు
సోహరాబ్ మోడీ
ధరప్రుఘ్నుని న్యాయ
జోధిరవశక్తం కంబైన్స్

దర్శకత్వం: కె.పి. ఆత్మ
సంగీతం: శంకర్ జైకిషన్
ఆంధ్ర: వెర్టికి రిలీజ్
సీడెడ్: నవభారతి.

ఏక్ నారీ ఏక్ బ్రహ్మచారి
ఈస్ట్‌మన్ కలర్
NAVRANG

నేడే చూడండి!

వంశోద్ధారకుడికోసం శ్రీనివాసరావు పడిన ఆవేదన మీ హృదయాలను కదిలిస్తుంది!

మాధవీ ఆర్ట్ పిక్చర్స్ వారి
వంశోద్ధారకుడు
నిర్మాత: A.S.R. ఆంజనేయులు
దర్శకత్వం: P. సాంబశివరావు

పేరు కరణం కామయ్య! కాని, బుద్ధికి కలహాల కామయ్య!

నేను మీకు నమస్కారం పెట్టటంలేదు. ఏం? ఎందుకని? ఎలక్షన్ల ముందు నమస్కారాలు పెట్టడం ఆ తరువాత పెట్టించుకోడం ఎలక్షన్లలో నిలబడే వారిపని.—

ఊళ్ళో పెళ్ళయితే కుక్కలకి హడావుడి! ఎలక్షన్లువస్తేమనలాంటి వాళ్ళకి హడావుడి! ఏం? ఎందుకని?

నీ పదేళ్ళ ప్రెసిడెంటు గిరిలో పనులు పేరబెట్టావు! డబ్బుమురగబెట్టావు. కనుక ఇప్పుడు రోడ్లు వేసినట్లే వేసి- కంకరపోసి- తారు పూసినట్లే పూసి- పనులు చేసినట్టు లెక్కలోరాసెయ్- ఆ డబ్బంతా గుటుక్కున మింగు! బ్రేవ్‌మని త్రేన్పు!

భోజనం మన కోసం! ఈ నామాలు ఇతరులకోసం!!

ఇలాంటి నామాలూ, పంగనామాలు గురించి ఎన్నో చెబుతాను.

చూడండి!

జెమిని సమర్పించు
మంచిరోజులు వచ్చాయి
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: వి. మధుసూదనరావు
నిర్మాత: వస్. ఎస్. బాలన్

మే 18 వతేదీ రాత్రి 9-45 గంటలకు కరణం కామయ్య అనగా శ్రీ నాగభూషణం ప్రత్యేక వ్యాఖ్యానంతో వివిధ భారతిలో "మంచిరోజులు వచ్చాయి" ప్రోగ్రాం వినండి.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 75667 & 75226